# బైడెన్ సర్కారుకు తప్పిన 'షట్‌డౌన్' ముప్పు

## మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** అమెరికా ఫెడరల్ ప్రభుత్వాన్ని నడిపించడానికి అవసరమైన కీలక ద్రవ్య వినిమయ బిల్లుకు ఎట్టకేలకు ఆమోదం లభించింది. శుక్రవారం పొద్దుపోయాక యూఎస్ కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. ఫండింగ్ గడువు ముగిసిన 38 నిమిషాల తర్వాత సెనేట్‌లో ద్రవ్య వినిమయ బిల్లు పాసైంది. డెమోక్రాట్ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉన్న సెనేట్‌లో 85-11 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. రిపబ్లికన్ల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు ఇదివరకే గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో అమెరికాకు షట్‌డౌన్ గండం తప్పింది. అధ్యక్షుడు జో బైడెన్ సంతకం పెడితే ఈ బిల్లు చట్టంగా మారిపోతుంది. ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణకు అవసరమైన ఉద్దీపన ప్యాకేజీ అందుతుంది. నిజానికి ఈ బిల్లులు ఇదివరకే ఆమోదం పొందాల్సి ఉంది. కానీ, అమెరికా తదుపరి అధ్యక్షుడిగా త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్న డొనాల్డ్ ట్రంప్ బిల్లులో పలు కీలక మార్పులు సూచించారు. దీంతో బిల్లులో మార్పులు చేసి మళ్లీ చట్టసభ ముందుకు తీసుకురావాల్సి వచ్చింది. ప్రభుత్వ ఫండింగ్ గడువు ముగిసిపోవడానికి కొన్ని గంటల ముందు స్పీకర్ మైక్ జాన్సన్ ఈ కొత్త బిల్లును ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. దీంతో ఉత్కంఠ మధ్య బిల్లు ఆమోదం పొందింది. బిల్లు పాస్ అవుతుందనే నమ్మకంతో బైడెన్ ప్రభుత్వం ఎలాంటి మధ్యంతర చర్యలు చేపట్టలేదు. కాగా, షట్‌డౌన్ పరిస్థితి తలెత్తి ఉంటే ప్రభుత్వ ఉద్యోగులకు కనీసం జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితులు ఏర్పడి ఉండేవి.

# కువైట్ కు బయల్దేరిన ప్రధాని మోదీ

## మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** భారత ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ కు బయల్దేరారు. కువైట్ లో ఆయన రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. భారత ప్రధాని కువైట్ లో పర్యటించనుండటం 43 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. దీంతో, మోదీ పర్యటనకు ప్రాధాన్యత నెలకొంది. 1981లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కువైట్ లో పర్యటించారు. 2009లో నాటి ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ ఆ దేశంలో పర్యటించారు. కువైట్ పర్యటనలో ఆ దేశ రాజు అమీర్ షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబ్బర్ అల్ సభాతో మోదీ సమావేశమవుతారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య బంధం మరింత బలోపేతమయ్యే దిశగా ఇరువురు చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం, సంస్కృతి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. కువైట్ లో నివసిస్తున్న భారతీయులతో కూడా మోదీ సమావేశం కానున్నారు. వారిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

# 5 నిమిషాల ముందు చెప్పాడు.. అశ్విన్ రిటైర్మెంట్‌తో నిజంగా షాకయ్యా

## మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు అల్విదా చెప్పి అందరికీ షాకిచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ మధ్యలో అతడు ఇలాంటి షాకింగ్ నిర్ణయం తీసుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇదే విషయమై తాజాగా తోటి స్పిన్నర్ రవీంద్ర జడేజా మాట్లాడుతూ అశ్విన్ రిటైర్మెంట్ తనకు నిజంగా షాకిచ్చిందన్నాడు. ఆ రోజంతా తామిద్దరం కలిసే కూర్చున్నామని, కానీ రిటైరయ్యే ఐదు నిమిషాల ముందు తనతో ఆ విషయం చెప్పినట్లు జడ్డూ పేర్కొన్నాడు. మెల్‌బోర్న్‌లో జడేజా విలేకరులతో మాట్లాడుతూ.. "ఆ రోజంతా ఇద్దరం కలిసే కూర్చున్నాం. కానీ రిటైరయ్యే 5 నిమిషాల ముందు, అంటే ప్రెస్ మీట్ ముందు నాకు అశ్విన్ విషయం చెప్పాడు. చాలా షాకయ్యా. అతని ఆలోచనాశైలి అలాగే ఊహాతీతంగా ఉంటుంది. ఇది జరగబోతోందని ఎవరో నాకు చెప్పారు. కానీ, నేను నమ్మలేదు. నా ఆన్-ఫీల్డ్ మెంటార్ లాగా ఉండేవాడు. ఇకపై అతణ్ని చాలా మిస్ అవుతాను. మేము బౌలింగ్ భాగస్వాములుగా చాలా ఏళ్లుగా కలిసి ఆడాం. మ్యాచ్ పరిస్థితికి సంబంధించి మేము మైదానంలో ఒకరికొకరు తరచూ సందేశాలు పంపించుకునే వాళ్లం. ఇప్పుడు నేను ఈ విషయాలన్నింటినీ కోల్పోతాను. రెడ్‌బాల్ క్రికెట్‌లో భారత్ తరపున అశ్విన్ చాలా కీలక పాత్ర పోషించాడు. అతడి స్థానాన్ని భర్తీ చేసేందుకు యువ క్రికెటర్లకు ఇది మంచి అవకాశం. అశ్విన్ స్థానం భర్తీ చేసే ప్రస్తుత ప్లేయర్లలో వాషింగ్టన్ సుందర్ ఫస్ట్ చాయిస్ అనేది నా అభిప్రాయం. భారత జట్టు త్వరలోనే మెరుగైన ఆల్‌రౌండర్, బౌలర్‌ని పొందుతుందని ఆశిస్తున్నాను" అని జడేజా చెప్పుకొచ్చాడు. ఇక రవిచంద్రన్ అశ్విన్ తన టెస్టు కెరీర్‌లో 106 మ్యాచులు ఆడాడు. 37సార్లు ఐదు వికెట్ల హాల్ నమోదు చేశాడు. మొత్తంగా 537 వికెట్లు తీశాడు. అలాగే 3,503 పరుగులు చేశాడు. అశ్విన్ భారత జట్టు తరపున ఎంతంటి కీరోల్ పోషించాడనేది ఈ గణాంకాలే చెబుతాయి.

# అది రుణమాఫీ కాదు.. వడ్డీ మాఫీ: సీతక్క

## మొదటి పేజి తరువాయి

అలాగే, రైతులకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఇచ్చింది రైతుబంధు కాదు.. పట్టా పెట్టుబడి అని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధమే నడుస్తోంది. తాజాగా సభలో మంత్రి సీతక్క.. బీఆర్ఎస్ నేతలకు కౌంటరిచ్చారు. సభలో సీతక్క మాట్లాడుతూ.. కౌలు రైతుల గురించి మీకు మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు ఉందా?. కౌలు రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలని అన్నది మీరు కాదా. అద్దె ఇంట్లో ఉన్నవాళ్లు ఓనర్ అవుతారా? అని అన్నది ఎవరు?. ఈ రాష్ట్రంలో భూముల పై సమగ్ర సర్వే జరగాలి. వందల ఎకరాల్లో ఫాంహౌస్‌లు ఉన్నాయి. 5,6 లక్షల జీతాలు తీసుకునేవారు కూడా రైతుల ముసుగులో రైతుబంధు తీసుకున్నారు. గుట్టలు, రోడ్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. నిజంగా వ్యవసాయం చేసే కౌలు రైతులకు రైతుబంధు రాలేదు. బీఆర్ఎస్ ఇచ్చింది రైతుబంధు కాదు.. పట్టా పెట్టుబడి. పట్టాలేని ఎంతో మంది రైతులకు రైతుబంధు రాలేదు. బీఆర్ఎస్ చేసింది రుణమాఫీ కాదు.. వడ్డీ మాఫీ. బీఆర్ఎస్ అందరికీ రుణమాఫీ చేస్తే.. ఇప్పుడు 30వేల కోట్ల రుణ భారం ఎందుకు ఉంది. భూమి లేని పేదలకు మీరు ఏమిచ్చారు?. ఉచిత బస్సు సౌకర్యం ఇస్తే.. బీఆర్ఎస్ ఓర్వలేకపోతుంది. వందల ఎకరాల ఫాంహౌస్‌లకు రైతు భరోసా ఇవ్వాలని బీఆర్ఎస్ అడుగుతుందా?. రైతు భరోసా ఎవరికి ఎంత పోతుంది అనేది అన్ని గ్రామాల్లో స్పష్టంగా వివరాలు ఉంచాలి అని కామెంట్స్ చేశారు.

# అది నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

## మొదటి పేజి తరువాయి

స్పీకర్ ఫార్మాట్‌లో ఎమ్మెల్యే పదవికి రిజైన్ చేస్తానని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇతర పెద్దలకు కేటీఆర్ ఈ ఛాలెంజ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతు భరోసా ఇవ్వలేదని, రెండు పంటల సాయాన్ని ఎగ్గొట్టారని మాజీ మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రతి రైతుకి రూ.17వేలు బాకీ పడ్డారని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ కలిపి రూ.26 వేల కోట్ల మేర బాకీ పడ్డారని కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పాలనలో 24 గంటలపాటు కరెంట్ ఇస్తున్నట్లు ప్రభుత్వ పెద్దలు ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సభను వాయిదా వేసి నల్గొండ జిల్లాకు వెళ్లి పరిస్థితులు పరిశీలిద్దామని, 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే బీఆర్ఎస్ శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తుందని కేటీఆర్ సవాలు విసిరారు. రైతుల బకాయిలను చెల్లించి కొత్తగా రైతు భరోసాను అందివ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. అసెంబ్లీ సమావేశాలను పది రోజులపాటు పొడిగించాలని స్పీకర్‌ను ఆయన కోరారు. విద్యుత్, నీటి పారుదల, మిషన్ భగీరథ అంశాలపై చర్చ చేపట్టాలని అన్నారు.

# ఇక గంటలోపే తిరుమల శ్రీవారి దర్శనం..

## మొదటి పేజి తరువాయి



అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో దర్శనాలు పూర్తి చేసేలా కార్యచరణను టీటీడీ అధికారులు రూపొందించారు. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని శ్రీవారి దర్శనానికి గురువారం నుంచే ప్రయోగాత్మకంగా అమలు చేయడం ప్రారంభించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. వారం రోజుల పాటు ఈ టెక్నాలజీని ప్రయోగాత్మంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ ప్రక్రియ విజయవంతమైతే ఈ నెల 24వ తేదీన జరగబోయే పాలక మండలిలో దీనికి ఆమోదం తెలపనున్నట్లు పేర్కొన్నారు.

ఏఐ టెక్నాలజీతో దర్శనం ఎలా అంటే..

గంటలోపే దర్శనం చేయించడానికి మొదటగా భక్తుల ఆధార్ కార్డు నంబర్, ఫేస్ రికగ్నేషన్ రసీదు ఇస్తారు. అందులో వారికి శ్రీవారి దర్శన సమయాన్ని సూచిస్తూ ఒక టోకెన్ అందిస్తారు. ఈ టోకెన్ తీసుకున్న సందర్శకులు వారికి సూచించిన సమయానికి నేరుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకోగానే ఫేస్ రికగ్నిషన్ ఎంట్రన్స్‌లో స్కానింగ్ అనంతరం క్యూ లైన్‌లోకి పంపుతారు. గంట సమయంలోపే స్వామివారి దర్శనం పూర్తవుతుంది. ఈ టోకెన్ల జారీకి దాదాపు 45 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సిబ్బందితో పని లేకుండా ఏఐ టెక్నాలజీని తిరుమల కొండపై అమలు చేయనున్నారు. ఈ విధానం అమలుకు ఏఐ సాఫ్ట్‌వేర్‌ను అందించేందుకు నాలుగు విదేశీ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. వాటి ద్వారా ఏర్పాట్లు చేశారు. ఈ విధానం సక్సెస్ అయితే భక్తులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. అయితే క్యూలైన్లను మెయింటైన్ చేయడమే కాకుండా, వీఐపీలను ఎంతగా నియంత్రిస్తే అంతగా భక్తులకు సరైన సేవలు అందే అవకాశం ఉందని బీఆర్ నాయుడు ట్విట్టర్(ఎక్స్) వేదికగా అభిప్రాయపడ్డారు.

# కేటీఆర్, హరీశ్ రావులకు రేవంత్ రెడ్డి సవాల్

## మొదటి పేజి తరువాయి



బీఆర్ఎస్ పార్టీ కాళ్లలో కట్టెలు పెడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన వద్దంటారు, ఫ్యూచర్ సిటీ వద్దంటారు, రుణమాఫీ వద్దంటారు, ఇండస్ట్రీ పెడతామంటే వద్దంటారు... ఇంకేం చేయాలని ప్రశ్నించారు. తనకు గుంటూరులో చదువుకున్న తెలివితేటలు లేవని... సామాన్యుడి తెలివితేటలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ లో కూడా కొందరు మంచి వాళ్లు ఉన్నారని రేవంత్ అన్నారు. వాళ్లంతా విధిలేని పరిస్థితిలో అక్కడ ఉన్నారని చెప్పారు. వాళ్లంతా తనకు కావాల్సిన వాళ్లేనని అన్నారు. కేటీఆర్, హరీశ్ రావులను సవాల్ చేస్తున్నానని... మూసీకి వెళ్దాం రావాలంటూ ఛాలెంజ్ చేశారు. గన్ మన్లు లేకుండా మూసీకి వెళ్దామని సవాల్ విసిరారు. 21 ఏళ్ల అనుభవం ఉందని హరీశ్ రావు చెప్పుకుంటున్నారని... ఆ అనుభవంతో స్పీకర్ మీద దాడి చేస్తారా? అని ప్రశ్నించారు.

నా తండ్రి పేరు చెప్పుకుని ఇక్కడి వరకు రాలేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తండ్రి పేరు చెప్పుకుని తాను ఈ స్థాయికి రాలేదని చెప్పారు. ఒక్కొక్కడిని తొక్కుకుంటూ ఇక్కడి వరకు వచ్చానని అన్నారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతుబంధు అమలులో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. శాసనసభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు, సాగులో లేని భూమి రైతులకు కూడా రైతుబంధు ఇచ్చారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ పనుల్లో పోయిన భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని దుయ్యబట్టారు. రాళ్లకు, రప్పలకు కూడా రైతుబంధు ఇద్దామా? అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం సర్వనాశనమయిందని రేవంత్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారని... మళ్లీ రాళ్లకు, రప్పలకు రైతుబంధు ఇవ్వాలని అంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ను ఆదర్శంగా తీసుకుని ఉంటే తాము కూడా ప్రతిపక్షంలో ఉండేవాళ్లమని చెప్పారు. 2024లో డిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదని అన్నారు. శాసనసభలో బీఆర్ఎస్ నేతలు చిల్లరగా వ్యవహరించినా తాము ఓపికగా ఉన్నామని రేవంత్ చెప్పారు. అబద్ధాలకు అధ్యక్షుడు కేసీఆర్ సభకు రావడం లేదని, ఉపాధ్యక్షుడు కేటీఆర్ వస్తున్నారని అన్నారు. అర్ధరాత్రి ఓఆర్ఆర్ ను అమ్మి రెండో విడత రుణమాఫీ నిధులిచ్చారని విమర్శించారు. స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయికి బీఆర్ఎస్ చేరుకుందని... ఆ పార్టీ తలుచుకుంటే రూ. 7 లక్షల కోట్ల రాష్ట్ర అప్పు కూడా తీర్చేస్తుందని రేవంత్ అన్నారు. రాష్ట్ర సంపద మొత్తం బీఆర్ఎస్ నేతల వద్దే ఉందని చెప్పారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ. 72 వేల కోట్లు అయితే... ఒక్క కేసీఆర్ మాత్రమే రూ. 6 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని దోచుకున్న ఆర్థిక ఉగ్రవాదులను వదిలి పెట్టాలా? అని ప్రశ్నించారు.

# ఉత్తరాంధ్రలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటన

## మొదటి పేజి తరువాయి



భారీ వర్షాలకు పంటలు నీటమునిగాయి. చేతికి వచ్చిన పంట ఇలా నీటిపాలు అవడంతో రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడం ప్రభావంతో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో మూడు రోజులు ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. బలమైన గాలులు వీచాయి. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలహీనపడుతోందని వాతావరణ శాఖ అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందని.. వాయుగుండం ఈశాన్య దిశగా కదులుతోందని తెలిపారు. రాగల 24 గంటల్లో వాయుగుండం బలహీన పడుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో వర్షాలు తగ్గుముఖం పడతాయన్నారు. ఉత్తరకోస్తా జిల్లాల్లో చెదురు మధురుగా వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే తీరం వెంబడి 35 నుంచి 45 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సముద్రంలో అల్లకల్లోలం కారణంగా మత్స్యకారులు వేటకు వెళ్ళారాదని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అలాగే పోర్టులకు మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతుందన్నారు. కాగా.. గడిచిన 24 గంటల్లో అత్యధికంగా విజయనగరం జిల్లా బొండపల్లిలో 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. బీమిలి సహా పలు ప్రాంతాల్లో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. అలాగే విశాఖలో 4 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

ముఖ్యమంత్రి సమీక్ష

మరోవైపు ఉత్తరాంధ్రలో వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు, అప్రమత్తతపై ముఖ్యమంత్రికి వివరణ ఇచ్చారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు అధికారులు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని.. వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# హీరో అంటే ఇలా ఉండాలి చిన్నా..!


## మొదటి పేజి తరువాయి



ఏం కష్టం పడ్డాడు చెప్పు అన్నాడు శ్రీనాథ్.. ఒరేయ్ అలాగనీకు యావత్ దేశంలోనే ఒక సంచలనం.. జగన్ జీవితమే ఒక వ్యక్తిత్వ వికాస పాఠం. నీలాంటి యువతకు ఒక రియల్ సక్సెస్ స్టోరీ అన్నాడు గోపాలం. ఏదీ అంత గొప్పేముందని అందులో.. అన్నాడు కొడుకు.. సరే పక్కన కూకో అంటూ.. గోపాలరావు చెప్పాడు నువ్వనుకుంటున్నట్లు జగన్ జీవితం కొన్నాళ్లవరకు.. వడ్డించిన విస్తరే కానీ.. ఆ విస్తరి అక్కర్లేదు.. తనకోసం కొత్తబాట వేసుకుందాం అనుకున్నాడు అందుకే రాజకీయాల్లోకి వచ్చాడు అన్నాడు తండ్రి.. అదెలా అన్నాడు శ్రీనాథ్.. అవును వైఎస్సార్ కొడుకుగా జగన్ ఒక సక్సెస్ ఫుల్ బిజినెస్ మ్యాన్.. కానీ తండ్రి మరణం తరువాత తనకంటూ ఒక బాటవేసుకున్నాడు. తండ్రిని గుండెల్లో పెట్టుకున్న ప్రజలకోసం తానూ అండగా ఉండాలని భావించాడు..' అందుకే సీఎం అయిపోయాడు అన్నాడు శ్రీనాథ్.. నీ తలకాయ.. అయన అంత సులువుగా అవ్వలేదు.. దీనికోసం పడిన కష్టాలు వింటే నువ్వు పడుతున్న ఇబ్బందులు కూడా ఒక సమస్యేనా అంటావు.. అన్నాడు నాన్న ఏం కష్టాలు నాన్నా.. సులువుగానే సీఎం అయ్యాడు కదా అన్నాడు శ్రీనాథ్. కాదురా బాబు.. వైయస్ మరణం తరువాత పొలిటికల్ స్క్రీన్ మీద అయన పాత్రను ముగించేందుకు ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఎన్నో కుట్రలు జరిగాయి. వైయస్సార్ పుణ్యాన మాంత్రులు అయినవాళ్లు.. ఎంపీలు అయినవాళ్లను సైతం జగన్ వెంట గోతులు తీశారు. అయినా ఈయనవెరవలేదు. నీలాగా భయం వేస్తోందని పారిపోలేదు. పరిస్థితులకు ఎదురీది.. సవాళ్లకు ఎదురేగి నిలబడ్డాడు.. కాలంతో కలబడ్డాడు... ఢిల్లీ పెద్దలతో తలపడ్డాడు.. అది కదా పోరాటం అంటే.. పోన్లే అలా చేసి గెలిచేసాడు.. సీఎం అయిపోయాడు అంతేనా అన్నాడు శ్రీనాథ్.. జగన్ జీవితం అంతవీజీగా అవ్వలేదురా... తన లక్ష్యసాధనకు అడ్డుగా ఉందని భావించిన ఎంపీ పదవిని వదిలేసాడు.. నువ్వు ఆఫ్ట్రాల్ సినిమాలు.. క్రికెట్ వదులుకోలేని అంటున్నావు ... లోకాన్ని తెలుసుకోవడానికి వేలకిలోమీటర్ల పాదయాత్రలు చేశాడు.. మొదటిసారి కూడా ప్రజలకు తానూ చేయగలిగేవే చెబుతాను తప్ప మోసం చేయలేను అంటూ సాధ్యాసాధ్యాలు పరిశీలించి కొన్ని కొన్ని హామీలు ఇచ్చి పోటీ చేసాడు. మంచి సీట్లొచ్చాయి.. కానీ అధికారం రాలేదు.. నీలాగా నావల్ల కాదని పారిపోలేదు.. ఆ వచ్చిన సీట్లలో కొందరు పార్టీమారిపోయారు.. ఆ పరిణామాలను చూస్తూ నవ్వుకున్నాడు.. రాటుదేలాడు తప్ప ఇది కష్టం అని వదులుకోలేదు.. మళ్ళీ రాష్ట్రం ఆ మూల నుంచి ఈ మూలకు పాదయాత్ర చేశాడు.. నువ్వు కూడా నే సిలబస్ మొత్తం ఆమూలాగ్రం ఇలాగె చదవాలి. "ఓహో.. ఒకే మరి నడిస్తే ఏమైంది.." అన్నాడు కొడుకు.. ఏముంది పాదయాత్రలో భాగంగా తాను చూసినా ప్రజల కష్టాలే అయన మ్యానిఫెస్టో అయింది. అదేమాట చెప్పాడు.. అఖండ మెజార్టీ సాధించాడు. రెండేళ్ల కోవిడ్ కాలంలోనూ ప్రజలను కాపాడుకుని దేశవ్యాప్తంగా పేరుపొందాడు.. రాష్ట్రంలో విద్యావైద్యరంగాలను పరుగులు పెట్టించాడు. పారిశ్రామికరంగం ఉరకలేసింది. అదిగాడా హీరో అంటే.. నీలాగా ఎప్పుడూ ఎక్కడా.. ఏనాడూ భయపడలేదు.. ఎవర్నీ లెక్కచేయలేదు.. అదిరా మగాడితనం అంటే.. అది కదా ఛాలెంజింగ్ అంటే.. నువ్వు ఆలా ఉండాలి.. హీరోలా ఎదగాలి.. ఈ ఎగ్జామ్స్ నాకొలెక్కా అనేలా ఎదురెళ్లి మరీ నీ దమ్ము చూపాలి అన్నాడు.. "అవును నాన్న.. నిజమే.. జగన్ రాజకీయ ప్రస్థానం ఒక స్ఫూర్తిమంతం. అయన గమనం ఒక వ్యక్తిత్వ వికాస పాఠం" అన్నాడు.. సరే మరి ఇప్పుడేమంటావ్ అన్నాడు గోపాలరావు.. లేదు నాన్న నేను ఈసారి మరింత రెట్టించి చదువుతాను.. సీట్ సాధించి నేనేమిటో చేసి చూపిస్తాను అంటూ బుక్స్ తీసుకుని బయల్దేరాడు.. కొడుకు వంక ఆలా చూస్తూ నిలబడిపోయాడు.. తండ్రి గోపాల రావు .. ఒరేయ్ ఈరోజు జగన్ పుట్టినరోజు.. ఆయనకు విషెస్ చెప్పి నీ చదువు ప్రారంభించు.. ఖచ్చితంగా పాసవుతావు అని చెప్పాడు.. సరే నాన్నా అంటూ కదిలాడు శ్రీనాథ్

# ఏజెన్సీ ప్రాంతాల్లో పవన్‌కు నీరాజనాలు పడుతున్న గిరిజనులు..

## మొదటి పేజి తరువాయి



వారితో సరదాగా ముచ్చటించిన ఉపముఖ్యమంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలన్నీ త్వరలోనే తీర్చుతానని పవన్ హామీ ఇచ్చారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యాలు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ వెంట జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ రమేశ్ బాబు, సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా పవన్ పర్యటన కొనసాగిస్తున్నారు. తమ గోడు వినేందుకు పవన్ రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వందల ఏళ్లుగా రోడ్లు, వైద్య, విద్య సదుపాయం లేక నానావస్థలు పడుతున్నామని, అలాంటిది ఇన్నాళ్లకు తమ సమస్యలు తీర్చేందుకు ఓ నాయకుడు వచ్చాడంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ గిరిజన ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ పర్యటించారు. వారి సమస్యలు చూసి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు, రోడ్లు, విద్య, వైద్యం వంటి సదుపాయాలు సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. స్థానికుల కేరింతల నడుమ డిప్యూటీ సీఎం పవన్ పర్యటన ఉత్సాహంగా కొనసాగుతోంది.

# వైఎస్ జగన్‌కు సీఎం చంద్రబాబు బర్త్‌డే విషెస్.. ఆసక్తికర ట్వీట్

## మొదటి పేజి తరువాయి



**హైదరాబాద్, :** ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్‌లో ఢీ అంటే ఢీ అంటూ నిత్యం రాజకీయ విమర్శలు, ఆరోపణలు గుప్పించుకుంటుంటారు. వారే ఏపీ ప్రస్తుత సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. రాజకీయ వైరాన్ని పక్కన పెట్టి ఇవాళ (డిసెంబర్ 21) పుట్టిన రోజు జరుపుకుంటున్న వైఎస్ జగన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని కోరుకుంటున్నట్టు ఆయన తెలిపారు. వైసీపీ కీలక నేత విజయసాయి రెడ్డి కూడా సోషల్ మీడియాలో జగన్‌కు బర్త్‌డే విషెస్ చెప్పారు. "వైఎస్ జగన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మంచి ఆరోగ్యంతో దీర్ఘాయువు పొందాలని కోరుకుంటున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. కాగా, జగన్ బర్త్‌డే వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నాయి. అభిమానులు కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఇక సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెబుతున్నారు.

# మీకొచ్చిన ఇబ్బంది ఏమిటీ సీఎం చంద్రబాబు గారు..

## మొదటి పేజి తరువాయి

ఈ ఆరు నెలల్లో పండుగలు, పబ్బాలు పేరు చెప్పి ఈ పథకం అమలును దాటవేశారంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల నిప్పులు చెరిగారు. కొత్త బస్సులు కొంటున్నామంటూ ఇన్నాళ్లూ చెప్పుకొచ్చారని.. కానీ ప్రస్తుతం మంత్రి వర్గ ఉప సంఘం పేరుతో మరికొన్ని రోజులు సాగతీతకు సిద్ధమయ్యారని ఆమె విమర్శించారు. శనివారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తోందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంలో ఇన్ని బాలారిష్టాలు ఎందుకు ? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆమె సూటిగా నిలదీశారు. చిన్న పథకం అమలకు కొండత కసరత్తు దేని కోసమంటూ ఈ పథకం అమలుపై చంద్రబాబు అనుసరిస్తున్న వైఖరిపై సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే ఈ పథకం అమలు చేసి చూపించారని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు.. ప్రస్తుతం ఉన్న బస్సుల్లోనే మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారన్న విషయాన్ని సైతం వైఎస్ షర్మిల ప్రస్తావించారు. ఈ పథకం అమలును బట్టి అదనపు ఏర్పాట్లను కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాలు చేసుకున్నాయని వివరించారు. జీరో టిక్కెట్ల కింద నెలకు రూ.300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వడానికి మీ ప్రభుత్వం వద్ద నిధులు లేవా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును ఈ సందర్భంగా వైఎస్ షర్మిల నిలదీశారు.

మీకు మనస్సు రావడం లేదా?

మహిళల భద్రతకు మీకు మనసు రావడం లేదా ? అంటూ సీఎం చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. ఈ పథకం అమలుకు తాము ఎప్పుడైనా సిద్ధంగానే ఉన్నామని ఆర్టీసీ యాజమాన్యం చెబుతోంటే మీకొచ్చిన ఇబ్బంది ఏమిటంటూ సీఎం చంద్రబాబును వైఎస్ షర్మిల నిలదీసే ప్రయత్నం చేశారు. కనీసం నూతన సంవత్సర కానుకగా అయినా.. మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటూ సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సూచించారు. ఈ హామీ విషయంలో మీ చిత్తశుద్ధి ఏమిటో నిరూపించుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

ఉచిత ప్రయాణంపై భిన్నాభిప్రాయాలు..

రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్నాయి. కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేశాయంటే.. ఆయా రాష్ట్రాలకు లెక్కకు మిక్కిలిగా ఆదాయం సమకూరుతోంది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరగడంతో.. రాజధాని లేని రాష్ట్రంగా మారింది. మరోవైపు గత జగన్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో కోట్లాది రూపాయిలు వారి ఖాతాల్లోకి కుమ్మరించింది. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయినా.. అప్పు చేసిన నిధులు తీసుకు వచ్చి.. ఆయా పథకాల లబ్ది దారుల బ్యాంక్ ఖాతాలో వేశారు. దీంతో రాష్ట్ర ఖజానా పూర్తిగా ఖాళీ అయింది.

ఒక్కొక్క హామీ అమలు కోసం..

అలాంటి వేళ.. 2024 మే మాసంలో జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకొంటూ వస్తోంది. ఇంకోవైపు అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఆ క్రమంలో నిధులు సమస్యల తీవ్రమవుతోంది. దీంతో కేంద్ర సాయాంతోపాటు ప్రపంచబ్యాంకు నుంచి రుణాలు పొందేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాంటి వేళ.. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేస్తే.. నిధుల సమస్య మరింత తీవ్రమవుతోందనే ఓ అభిప్రాయమైతే సర్వత్ర వ్యక్తమవుతోంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు పలుమార్లు రాష్ట్రంలో ఆర్థిక సమస్యలపై తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. అదీకాక.. కర్ణాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా.. చోటు చేసుకొంటున్న వరుస పరిణామాలపై ఆర్టీసీ సిబ్బంది సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే.

## శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ విద్యార్థులకు పారామీటర్లో ఉద్యోగాలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రంలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు ఎస్ఎస్ సి జిడి పారామెడికల్ వివిధ విభాగాల్లో లో 18 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం జరిగిందని వారిని కళాశాల ప్రాంగణంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి డీన్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. తిమ్మాపూర్ సిఐ స్వామి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో ఎలా ఉండాలి అని దిశా నిర్దేశం మిగితా విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని విద్యార్థులకు కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి ఏజీఎం వర్కోలు శ్రీనివాస్ పి ఓ మహిపాల్ రెడ్డి ఇంచార్జ్ రామకృష్ణ సందీప్ తిరుపతి విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సంబరాలు



దక్కిలి, మండలం రిపోర్టర్ - వీసి సుబ్బారాయుడు (శుభోదయం న్యూస్):వెంకటగిరి పట్టణంలోని నేదురుమల్లి కార్యాలయం నందు. శనివారం మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సంబరాల్లో దక్కిలి మండలం జేసిఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసరెడ్డి. వైఎస్ఆర్సిపి దక్కిలి ఇన్చార్జ్ పెట్లూరు జగన్మోహన్ రెడ్డి. డి.వడ్డిపల్లి ఎంపీటీసీ. సమాధి చెంచయ్య. సీనియర్ నాయకులు దశరథరామిరెడ్డి. బండి రమేష్ రెడ్డి. ముప్పాల. మురళీకృష్ణ. రమేష్ గౌడ్ పెంచలయ్య వెంకటేశ్వర్లు. మరియు. వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెమీ-క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన...





విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్,(శుభోదయం న్యూస్): : బొబ్బిలి పట్టణం ఆర్ సి ఎం చర్చ్ లో నిన్న సాయంత్రం నిర్వహించిన సెమీ-క్రిస్మస్ వేడుకల్లో, ఆర్ సి ఎం సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. బొబ్బిలి మండల స్థాయిలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, స్నేహానికి ప్రతీక అని కొనియాడారు..ప్రతి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో క్రిస్మస్ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోడూరు విచారణ డైరెక్టర్ మరియు ఫాదర్ శ్రీ యుగల్ కుమార్ గారు, బొబ్బిలి విచారణ చర్చ్ ఫాదర్ ఒమ్మి మోహన్ ప్రసాద్ , వైస్-ప్రెసిడెంట్ పలగర జయకుమార్ , ఆర్.సి.యం చర్చి సెక్రటరీ కౌలు చిరంజీవులు, ఆర్.సి.యం చర్చ్ సభ్యులు బి.సాంబశివరావు, పర్తాపు చంద్రశేఖర్, జి. అరుణ కుమారి, ఆర్.సి.యం చర్చి విచారణ పెద్దలు మరియు బొబ్బిలి మండల విశ్వాసులు పాల్గొన్నారు..!!

## విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ మరియు హెచ్ఎం ను సస్పెండ్ చేయాలి...

### బి.రవికుమార్ (ఏఐఎస్ఎఫ్)




పార్వతీపురం మన్యం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు బి. రవికుమార్,బిటి నాయుడు మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల లో 6వ తరగతి చదువుతున్న బిడ్డిక సుశాంత్ తో మరొక ఐదుగురు విద్యార్థులు గత శుక్రవారం స్కూలు నుండి ప్రక్కన ఉన్న తోటలో ఉసిరి కాయలు కోయడానికి వెళ్లారు. తోట యజమాని జనార్ధన్ వీరిని పట్టుకోవడానికి వెళ్లిన సమయం లో సుశాంత్ తో కలిసి వెళ్లిన నలుగురు తప్పించికొని పారిపోయారు. తోట యజమానికి సుశాంత్ దొరకడం తో చెట్టు కి కట్టి కాళ్లు, చేతులు కట్టి విపరీతంగా కొట్టడంతో కేకలు వేయడం తో అటుగా వెళ్తున్న వ్యక్తి చెట్టుకు కట్టిన సుశాంత్ ను విడిపించి హాస్టళ్ కు అప్పగించాడు.వార్డెన్ మరియు హెచ్ఎం నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని అన్నారు.జరిగే ఈరోజుకి వారం రోజులు అవుతున్న ఇంతవరకు పూర్తిస్థాయి అధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు.విద్యార్థికి విచక్షణగారహితంగా కొట్టిన యజమానిపై తక్షణమే పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.నిర్లక్ష్యం వహించిన వార్డెన్ మరియు హెచ్ఎం ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఇప్పుడు శుశాంత్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు మరి ఆ స్కూలు కు మరి వెళ్లను అంటున్నాడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలు అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) : భూకబ్జాలను అరికట్టడానికి రెవెన్యూ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తహసీల్దార్ కె నగేష్ తెలిపారు. శనివారం రెంటచింతలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 11 ఆర్జీలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. స్థానిక ఏడుమంగళం వాగు 167 నేషనల్ హైవే సమీపంలోని సర్వే నెం.879/ఎ 880లో ఉన్న 2ఎ. 32 సెం. స్థలం కబ్జాకు గురయ్యే అవకాశం ఉందని,హిందూ స్మశాన వాటిక స్థలం కూడా కబ్జాకు గురికాకుండా రక్షణ కల్పించాలని కోరుతూ గ్రామ సామాజిక అభివృద్ధి కమిటీ సభ్యులు నారాయణపురం శ్రీనివాసరావు, అలాగే తమ భూములు కబ్జాకు గురయ్యాని రీసర్వే కోరుతూ బాధితులు ఏచూరి వెంకట సైదయ్య, రామారావు దరఖాస్తులు అధికారులకు అందజేశారు.అనంతరం కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ సామాన్యుడి భూమికి రక్షణ కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ - 2024ను అమల్లోకి తెచ్చిందని తెలిపారు. భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా అప్పట్లో జరిగిన తప్పులను సరిదిద్దడానికి రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో ఎంపీడీవో సరోజినీదేవి, ఈవోపీఆర్డీ శ్రీనివాస్,ఆర్ ఐ పల్లా రామకృష్ణ, సర్వేయర్ లు పాల్గొన్నారు.

## ఎల్ బి పి అగ్రహారం సర్పంచ్ అనారోగ్యం తో మృతి



బుచ్చయ్యపేట,మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): మండలంలోని ఎల్ బి పి అగ్రహారం గ్రామ సర్పంచ్ తమరాన శ్రీను శనివారం మధ్యాహ్నం అనారోగ్యం తో మృతి చెందారు. గత కొన్ని నెలలు గా అనారోగ్యం తో బాధపడుతున్న సర్పంచ్ శ్రీను మృతి చెందడం దిగ్భ్రాంతి కి గురి చేసింది. వైసీపీ పార్టీ తరుపున సర్పంచ్ గా ఎన్నికల్లో పోటీ చేసిన మొదటి సారే గెలుపొంది ప్రజల్లో నిలిచారు. అయన మృతి తో గ్రామం లో విషాద ఛాయలు అలుమకొన్నాయి. ఈ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి కి గురై దుఃఖం సముద్రం లో మునిగారు. అయన మరణ వార్త తెలుసుకున్న పలు గ్రామాల సర్పంచ్ లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అయన కుటుంబ సభ్యులు కు తమ సంతాపం తెలియజేశారు. సర్పంచ్ గా తన పదవీకాలం ముగియకుండానే తనువు చలించడం దురదృష్టమని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

## వడ్డాదిలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): మండలంలో పలు చోట్ల మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలను శనివారం నిర్వహించారు.వడ్డాదిలో జడ్పిటిసి దొండా రాంబాబు,వైస్ ఎంపిపి దొండా లలితా నారాయణ మూర్తి ఆధ్వర్యంలో జగన్ పేరు మీద రామాలయంలో అభిషేకం, పూజలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.వడ్డాది కేజీబీవీ పాఠశాలలో ఈ ఏడాది టెన్త్ టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థినులకు రూ.3వేలు, రూ.1500లు,రూ.వెయ్యి చొప్పున నగదు పురస్కారం అందజేశారు.పేద బడుగు బలహీనవర్గాల నాయకుడు జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.మండల వైసిపి అధ్యక్షుడి అచ్చం నాయుడు, ఎంపీటీసీ కోరుకొండ రమణ, విజయరామరాజుపేట సర్పంచ్ విజయ్ కుమార్,వైసీపీ నేతలు కే.జనార్ధన రావు, చింతల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద హై స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు




యాడికి, డిసెంబర్ 21 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరిం చుకొని యాడికి మండలం కోనరోడ్ నందు గల శ్రీ వివేకానంద హైస్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.హెడ్ మిస్ట్రెస్ శైలజ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రంలో ఎన్నో గణిత సూత్రాలను కనుగొన్నారన్నారు.1887 లో జన్మించిన ఆయన గణితంలో 3900 సమస్యలకు సులభ తరమైన పరిష్కారాలను కనుగొన్నారని తెలిపారు. 32 సంవత్సరాల వయస్సులోనే ఆయన మరణించడం దురదష్టకరమన్నారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు గణిత భావజాలాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రంగారెడ్డి విద్యార్థిని విధ్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి, తండ్రులు పాల్గొన్నారు ..


## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): సిద్ధవటం భాకరాపేట వైయస్సార్ విగ్రహం వద్ద జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం భారీగా కేక్ కట్ చేసి వైఎస్ఆర్సిపి శ్రేణులకు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తినిపించారు. వేడుకలు అనంతరం జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు అకేపాటి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సెక్రెటరీ ఏకుల రాజేశ్వరి రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు నీలకంఠారెడ్డి, కెవి సుబ్బయ్య, భారీగా నాయకులు, ఉపాసిరమణారెడ్డి, ఉపాస శ్రీకాంత్ రెడ్డి, వలిచాన్, విజయమ్మ, చేపూరి ఓబయ్య, జ్యోతి సుబ్బారెడ్డి,సుబ్బరామిరెడ్డి సయ్యద్ నూర్ భాషా మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భూ సమస్యల, పరిష్కారం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

### నియోజకవర్గ యువ నాయకుడు రాజా నాయుడు



సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): రైతుల భూ సమస్యల పరిష్కారం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని గత ప్రభుత్వంలో రైతుల భూములు, భూ అన్యాక్రాంతం చేసిన పట్టించుకునే నాధుడు లేదని ఆయన అన్నారు. మండలంలోని జంగాలపల్లె గ్రామంలో శనివారం రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో నియోజకవర్గ యువనేత,రాజా నాయుడు మాట్లాడుతూ గత, వైసీపీ ప్రభుత్వంలో,రైతుల భూములు అన్యాక్రాంతం చేసిన పట్టించుకునే నాధుడు లేదని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సర్వీసులు ఏర్పాటు చేసిందని రైతుల భూ పట్టాల పాస్ పుస్తకాల పైన రాజముద్ర లేకుండా అప్పటి ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటో పెట్టడం రైతులను మోసగించడమే అని రైతుల భూములు అన్యాక్రాంతం చేస్తే మా రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త చట్టం అమలు చేశారని రైతుల భూములు సమస్య పరిష్కారం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి తాసిల్దార్ మాధవి లత, సర్పంచ్ వెంకటమ్మ, సర్వేయర్, సుదర్శన్, వీఆర్వో కేశవులు, పంచాయతీ కార్యదర్శి జానకి, తెదేపా నేతలు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి రాకతో ఏర్పాట్లు వేగవంతం

### సిద్ధవటం మట్టి రాజుల కోటను సందర్శించనున్నరాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్ ): సిద్ధవటం గ్రామం పర్యాటక కేంద్రమైన పురావస్తు శాఖ మట్టి రాజుల కోటకు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ పర్యటన సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసేదానికి కట్టుబడి ఉందని సిద్ధవటం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని అందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిపక్ష హోదాలో కౌలు రైతులకు ఆర్థిక సహాయం మంజూరు చేసినప్పుడు చెప్పిన వాగ్దానం మేరకు మంత్రి పర్యటిస్తున్నారని పురాతనమైన కోట అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య మండల కూటమి నేతలు పాల్గొన్నారు.

## టంగుటూరులో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కలెక్టర్!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- టంగుటూరు మండల కేంద్రంలో పరిశుద్ధ పనులను ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమిమ్ అన్సారియ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పరిశుద్ధ కార్మికులతో ఆమె ముఖాముఖి మాట్లాడడం జరిగింది. టంగుటూరు పట్టణంలో పలు ప్రాంతాలైన కొండపి రోడ్డు చేపల మార్కెట్ సెంటర్ అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితిలను డ్రైనేజీ వ్యవస్థ తదితర విషయాల గురించి స్థానిక ప్రజలను పరిష్కార మార్గాల గురించి సంబంధిత అధికారులను ప్రజా ప్రతినిధులను ఆమె అడిగి తెలుసుకోవడం జరిగింది. సమస్య ఉన్న దగ్గర సత్వరమే పరిష్కార మార్గాలను అవలంబించాలని కలెక్టర్ ఆదేశించడం జరిగింది. అంబేద్కర్ నగర్ సమీపంలో గల ప్రభుత్వ భూమిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టాలని అక్కడి ప్రజలకు కోరడం జరిగింది. అదేవిధంగా స్థానిక కస్తూరిభాయి ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమకు పర్మినెంట్ స్కూల్ బిల్డింగ్ కావాలని తెలియజేస్తూ వినతి పత్రం సమర్పించడం జరిగింది. గృహ నిర్మాణాల గురించి నూతన ఇళ్ల స్థలాలు కేటాయింపు గురించి పలువురు వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సత్వరమే అన్వేషించి పరిష్కార మార్గాలు చూపుతామని కలెక్టర్ తమిమ్ అన్సరియా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి డిపిఓ వెంకట నాయుడు ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ బాల శేఖర్ రావు స్థానిక మండల తాసిల్దారు జి ఆంజనేయులు పంచాయతీ మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు సర్పంచ్ మధిరాల మమత పంచాయతీ కార్యదర్శి హరిబాబు వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




## గురుకుల విద్యార్థినిలకు ఉపకార వేతనం పంపిణీ ఉల్లాస్ ట్రస్ట్




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- చెన్నైకు చెందిన ఇంటెలెక్ట్ డిజైన్ అరిన సాఫ్ట్వేర్ కంపెనీ వారి ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీలో భాగంగా ఉల్లాస్ ట్రస్ట్ సిబ్బంది సర్వీస్ డెలివరీ మేనేజర్ దింటకుర్తి బాలకృష్ణ సారథ్యంలో స్థానిక సింగరాయకొండ డా. బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9 10వ తరగతి చదువుతున్న పదిమంది విద్యార్థినిలకు 10 వేల రూపాయలు మెరిట్ స్కాలర్షిప్ అందజేశారు.ఈ సందర్భంగా దింటకుర్తి బాలకృష్ణ మాట్లాడుచు దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువు చున్న ఎంపిక చేయబడిన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలు ప్రతి సంవత్సరం అందజేస్తున్నామని,దీనిలో భాగంగానే మన జిల్లా పరిధిలో పలు పాఠశాలలో ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు.అదేవిధంగా పదవ తరగతి తర్వాత కూడా ఎంపిక కాబడిన విద్యార్థులు చదివే చదును బట్టి ఉపకార వేతనం అందజేయనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం వసుధ ,సంబంధిత సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డి.శిరీష, హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు,డి హరికృష్ణ,, కోటి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతవరంలో జరిగిన గ్రామసభ!







టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో శనివారం గ్రామ రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల తాసిల్దారు జి ఆంజనేయులు సర్వేయర్ నందయ్య డి టి శ్రీధర్ వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది. రైతులు ప్రజలు రెవెన్యూ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను సంబంధిత అధికారులకు అర్జీల రూపంలో సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ఉప సర్పంచ్ కసుకుర్తి భాస్కర్ రావు కాట్రగడ్డ జయరావు తదితర ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## టంగుటూరులో జరిగిన వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు!







టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు టంగుటూరులో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నేతలు ముందుగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. తదనంతరం స్థానిక పార్టీ కార్యాలయ ఆ వరణంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గ జిల్లా మండల గ్రామ స్థాయి పరిధిలోని వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు పుట్టా వెంకటరావు బొట్ల రామారావు బీనీడి ఉదయ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మాలకొండ దేవస్థానంను దర్శించుకున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ను కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి, అమ్మవారి దర్శనం చేయించారు. ఆలయ అధికారి సాగర్ బాబుతో భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఏర్పాట్లు మరియు దేవస్థానం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం ధరలు డమాల్

## కొత్త ఒడ్లు రాకతో ఒక్కసారిగా తగ్గిన బియ్యం ధరలు

### ఒక రైస్ బ్యాగ్ పై 200 కు పైగా ధరలు తగినట్లు తెలిపిన వ్యాపారులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): నిన్న మొన్నటి వరకు హద్దు అదుపు లేకుండా 25 కేజీల ఒక రైస్ బ్యాగ్ 1000 నుంచి సుమారు 1400, 1500 వరకు అమాంతంగా పెరిగిన ధరలు ఒక్కసారిగా 200 నుంచి 300 వరకు బియ్యం ధరలు తగ్గినట్లు హెూల్ సేల్ రైస్ వ్యాపారస్తులు తెలిపారు.




వినియోగదారుల నెలసరి ఖర్చులో కేవలం ఒక్క బియ్యం బస్తా పైన 400 నుంచి 500 వరకు భారం పడి సగటు పేద మధ్యతరగతి ప్రజలు ఈ మధ్య వరకు ఇబ్బందులు పడ్డారు. బియ్యం ధరలు తగ్గడం ప్రారంభంతో పలువురు వినియోగదారులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. తగ్గిన ధరల వ్యత్యాసంతో కూరగాయలు ,పండ్లు, ఆకుకూరలు కొనవచ్చని వారన్నారు. ఈ సందర్భంగా పలువురు హెూల్సేల్ వ్యాపారులను శుభోదయం జిల్లా బ్యూరో చంద్ర వివరణ కోరగా మార్కెట్లోకి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కొత్త ఒడ్లు రావడంతో క్రమేపీ బియ్యం ధరలు తగ్గుముఖం పడుతున్నాయని వారన్నారు. ఏది ఏమైనా బియ్యం ధరలు తగ్గడం పేద మధ్యతరగతి కుటుంబాలకు కొంత ఊరటను కలిగించే అంశం.

# కనిగిరిలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



కనిగిరి, రిపోర్టర్ జి . ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఇందులో భాగంగా 78 మంది రక్తదానం చేయగా 3800 పైచిలుకు మహిళలకు చీరలు పంపిణీ ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు రానున్న రోజుల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు అనంతరం ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఘనంగా నిర్వహించుకుంటున్నారని అన్నారు అలానే సంక్షేమ పాలన అందించిన జగనన్నకు రాష్ట్ర ప్రజలు ఎప్పుడు వెన్నంటే ఉంటారని అన్నారు అలానే అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు వెంటనే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని అన్నారు ఏది ఏమైనా జగనన్న సంక్షేమ పాలన తిరిగి రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజ్ పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మి పీసి పల్లి జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి వయసు ఎంపీపీ తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి, రాచపూడి మాణిక్యరావు, పామూరు జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,, కాకర్ల వెంకటేశ్వర్లు, హెచ్ఎం పాడు మండలం పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, హనుమంతునిపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,గురు ప్రసాద్, కనిగిరి మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రసూల్ డాక్టర్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బుజ్జి, మున్సిపల్ కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి మహిళా నాయకులు నాగమణి నాగూర్బి భారతి తదితరులు పాల్గొన్నారు.

## 300కి చేరిన బ్యాటరీ ఆటోలు

## ఇలాగే కొనసాగితే గిన్నిస్ బుక్ లోకి ఎక్కడం ఖాయం





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): బ్యాటరీ ఆటోల వినియోగంలో కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం త్వరలో గిన్నిస్ బుక్ లోకి ఎక్కే విధంగా సుమారు 300 ఆటోలతో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నది. ఒకటి రెండు ఆటోలతో మొదలై ఇప్పుడు సుమారు 300 కి చేరుకోవడం ఒక రికార్డు అవుతుందని స్థానికులు తెలిపారు.సుమారు 300 ఆటో లతో పట్టణంలో హల్చల్ చేస్తున్న బ్యాటరీ ఆటోల లో సుమారు 250 మందికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం కోసం మెరుపు బ్యాటరీ ఆటోల నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ, ఎస్ఐపట్టణంలో ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన బ్యాటరీ ఆటోలతో రకరకాల సమస్యలు ఎదురవుతుండడంతో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు శనివారం వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారికి తగు సూచనలను చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వాహనదారులు నడుచుకోవాలని సూచించారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

# క్లీన్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న - మంత్రి స్వామి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా





టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలోని సూరారెడ్డి పాలెం గ్రామంలో శనివారం జరిగిన 'క్లీన్ ప్రకాశం - గ్రీన్ ప్రకాశం' కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమిమ్ అన్సరియ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ కూడా నిధులు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. అదే తమ కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత విషయంలో చేసే కార్యక్రమాల్లో జిల్లా ప్రజలంతా పాల్గొనాలని మంత్రి స్వామి పిలుపునివ్వడం జరిగింది.

## బాధ్యత మరిచితే బాధ్యులవుతారు

## ఆటో డ్రైవర్లకు స్వీట్ వార్నింగ్ ఇచ్చిన సీఐ భీమా నాయక్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): మీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ పరిమితికి మించి బ్యాటరీ ఆటోలో ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు అన్నారు. శనివారం డ్రైవింగ్ లైసెన్స్ లేని, సరైన పత్రాలు లేని సుమారు 30 ఆటోలను గుర్తించి ఆటో డ్రైవర్ డ్రైవర్లకు స్వీట్ వార్నింగ్ ఇచ్చిన సీఐ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు విచిత్ర వేషధారణ లేకుండా సంస్కారంగా ఉండాలని సూచించారు. పెండింగ్ చలానాలు పూర్తిగా చెల్లించి, డ్రైవింగ్ లైసెన్సులు పొందిన తర్వాత ఆటోలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇదే చివరి హెచ్చరిక అని గుర్తించాలని అన్నారు. మరలా మరలా తప్పులు చేస్తే కఠినమైన సెక్షన్లతో కేసులు నమోదు చేయడం ఖాయమని అన్నారు.

# బాల్యం నుంచే సామాజిక స్పృహ అవసరం రెడ్ ఫీల్డ్ కిడ్స్ ఫెయిర్ లో డి.యస్.పి శ్రీధర్



కావలి : (శుభోదయం న్యూస్) : విద్యార్థులకు బాల్యం నుంచే సామాజిక స్పృహ, వివిధ అంశాలపై సృజనాత్మకతను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డి.యస్.పి శ్రీధర్ పేర్కొన్నారు.ముసునూరు రెడ్ ఫీల్డ్ పాఠశాల లో విద్యార్థుల కోసం నిర్వహించిన కిడ్స్ ఫెయిర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు సమాజం ఉన్నత విలువలతో కొనసాగాలంటే బాల్యం నుంచే విద్యార్థులకు సామాజిక అంశాల పై అవగాహన ఏర్పాటు చేయాలని సూచించారు. నేడు యువతను ప్రక్క దారి పట్టించే



అంశాలు ఎన్నో ఉన్నాయని వారిలో నైతిక విలువలు ఉంటేనే మంచి సమాజం వస్తుందని అన్నారు. కేవలం పుస్తకాలకు, తరగతి గదులకు విద్యార్థులను పరిమితం చేయకుండా ఇలాంటి కార్యక్రమాలు తరచూ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇలాంటి వి ఏర్పాటు చేసిన రెడ్ ఫీల్డ్ కరస్పాండెంట్ సాయి అభినవ్, అకడమిక్ హెడ్ నిహారిక ను అభినందించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ అంశాలను ఆయన సందర్శించి వారిని ప్రశ్నిస్తూ, అభినందించారు.ప్రకృతి వాతావరణం లో చదువు అంటే ఆట అనే భావన కల్పిస్తూ విద్యార్థులకు రెడ్ ఫీల్డ్ లో విద్యను అందిస్తున్నట్లు కరస్పాండెంట్ అభినవ్ తెలిపారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు,పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా డి.యస్.పి శ్రీధర్ ను రెడ్ ఫీల్డ్ అకడమిక్ హెడ్ నిహారిక ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు.

## బి ఆర్ ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లోని పామూరు రోడ్ లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కర రావు గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 22వ తేదీన శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకుని గణిత శాస్త్ర దినోత్సవం గా జరుపుకుంటామని, నేటి విద్యార్థులు రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని తార్కిక,వివేచన లక్షణాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు గారు మాట్లాడుతూ వేగం,ఖచ్చితత్వం గణితానికి రెండు కళ్ళు లాంటివని, గణితం లేని ప్రపంచాన్ని ఊహించలేమని, గణిత శాస్త్ర గొప్పతనాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు గారు,డైరెక్టర్ బి. నరేంద్రబాబు గారు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉంది : రావుల వెంకయ్య



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):దేశ భవిష్యత్తు కేవలం యువత పై ఆధారపడి ఉందని యువత రోలోభాలకు లోబడకుండా వారి జీవన ప్రయాణం ఏమిటో తెలుసుకొని ముందుకు సాగాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య అన్నారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ సమావేశం ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చేవూరు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రావుల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడడం సరికాదని మండిపడ్డారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉన్న సందర్భంలో అమిత్ షా అతనిని తక్కువ చేసి మాట్లాడి చాలా తప్పు చేశాడని దానిని క్షమించరాని చర్యగా పరిగణలోకి తీసుకోబడుతుందని ఆయన అన్నారు. యువతను పక్కదారి పట్టించుకోములో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు ముందంజలో ఉంటున్నాయని వారి మాటను, వారు పెట్టే ప్రలోభాలకు ఎవరు లొంగకుండా నిజ నిజాలు తెలుసుకొని యువతరం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వంలో యువతకు అనేక నష్టం కలిగిందని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మాయ మాటలు చెప్పి బిజెపి ప్రభుత్వం దాదాపు 3 పర్యాయాలు అధికారంలోకి వచ్చిందని అయినా యువతకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేటుపరం చేస్తూ ఉన్న ఉద్యోగాలనే తీసేసే ప్రయత్నాలు తీవ్రతరం చేసిందని వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం దేశంలో యువతరానికి ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఉన్న ఉద్యోగస్తులకు వేతనాలు సక్రమంగా ఇవ్వకుండా వారిని అనేక ఇబ్బందులు పెడుతున్నారని యువత అంటే కేవలం వారి ఎన్నికల ప్రచారానికి వాళ్ల గెలుపుకు నాందిగా చూస్తున్నారే తప్ప వారి బాగోగులు చూడటం లేదని ఎద్దేవా చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో యువత పాత్ర చాలా కీలకంగా ఉందని భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో పోరాట యోధులు యువతరంలోనే తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి దేశ స్వాతంత్రోద్యమంలో పాలుపంచుకున్నారని గుర్తు చేశారు. అటువంటి దేశంలో ప్రస్తుత పాలకుల చేతిలో యువతరం నలిగిపోకుండా ముందుకు తీసుకుపోతున్న ఏకైక సంఘం అఖిలభారత యువజన సమాఖ్య అని ఆయన అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో అఖిలభారత యువజన సమాఖ్య ఎంతో కీలకపాత్ర పోషించి ఎన్నో పోరాటాల ద్వారా యువతరానికి అనేక ఉద్యోగ అవకాశాలు తోపాటు మేలు చేసిన ఘనత అఖిలభారత యువజన సమాఖ్య సాధించిన గొప్ప చరిత్ర ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు చేవూరి దుర్గాప్రసాద్, బొజ్జ చంద్రమోహన్, ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వడిగ్రీ కళాశాల లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భం గా, శనివారం నాడు గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 137వ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.ఎల్. సుధా రాణి మాట్లాడు తూ గణితం లో రామానుజన్ పరిశోదన లు యువతకు ప్రేరణ అని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని గణిత శాస్త్ర విభాగం అధిపతి డా. సి. మాణిక్య రావు నిర్వహించారు. ఈ కార్యక్రమములో అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 15 మందితో నూతన కమిటీ ఎన్నిక



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో శనివారం జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నూతన కమిటీని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రతి పాత్రలో యువత పాత్ర కీలకమైందని దానిని అనుసరించి ముందుకు పోవాల్సిన బాధ్యత యువతరంపై ఉందని అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య ద్వారా యువతరానికి ఉద్యమ పోరాటాల ద్వారా అనేకం సాధించిందని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో అఖిల భారత యువజన సమాఖ్య పాత్ర కీలకంగా ఉందని తద్వారా దేశానికే వెన్నుముకగా యువత పాత్ర ఉందని నిరూపించిందని ఆయన అన్నారు. అనంతరం 15 మందితో ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులుగా చేవూరు దుర్గాప్రసాద్ ప్రధాన కార్యదర్శులుగా బొజ్జ చంద్రమోహన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నిక కాబడిన మా కమిటీ ఎంతో బలంగా ఉందని రానున్న రోజుల్లో యువత పాత్ర పై పని చేస్తామని వారు అన్నారు. కందుకూరు నియోజకవర్గం లో యువతకు ఉపాధి కల్పన లేక వలసబోతున్న పరిస్థితులు ఉన్నాయని మా కమిటీ దానిపై దృష్టి పెట్టి వలసలు తగ్గించే ప్రయత్నంలో భాగంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేని నిలదీస్తామని వారు అన్నారు. ఎన్నుకున్న కమిటీలో గౌరవ అధ్యక్షులుగా యర్రంశెట్టి ఆనందమోహన్, అధ్యక్షులుగా చేవురి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా కలవకూరి హరిబాబు, బొల్లోజుల మణికంఠ, ఉప్పుటూరి శ్రవణ్ కుమార్, అముదాలపల్లి వెంకటేశ్వర్లు, ఆలూరి చంద్ర, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, దాసరి వెంకట్రావు, నిఖిల్, యాసిన్, వేణు గోపాల్, సాగర్, పెముల అనిల్, కోశాధికారి కోటకొండ రవికుమార్ లు ఉన్నారు.

# చెంచులక్ష్మీపురంలో నాటుసారాస్వాధీనం



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : డిప్యూటీకమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరువారిఆదేశాలమేరకుశనివారంబోగోలుమేజర్ పంచాయతీపరిధిలోని చెంచులక్ష్మీపురంలోదాడులునిర్వహించి నాటు సారాతయారు చేస్తున్నకప్పంరాళ్ళతిప్పకు చెందినవల్లాగియోహానుఅనే వ్యక్తినిఅరెస్టుచేసి10లీటర్లనాటు సారాస్వాధీనంచేసుకోవడంతో పాటు సారాతయారీకిసిద్ధంగా ఉన్న 200 లీటర్ల బెల్లపువూటను ధ్వంసంచేసినట్లు కావలిఎక్సైజ్ ఎస్ ఐ దేవికతెలిపారు. రాబోవు పండుగలకువిక్రయించేందుకు చెంచులక్ష్మీపురంలోనాటుసారా తయారుచేస్తున్నారన్న సమాచారంమేరకు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులుపర్యవేక్షణలో దాడులునిర్వహించిముద్దాయిని అరెస్టుచేశామన్నారు. ఇప్పటికే అనుమానితగ్రామాలలోనాటు సారాతయారీ బెల్టుషాపుల నిర్వహణలపై నిఘా ఉంచామని, సమాచారంవచ్చినమరుక్షణం దాడులునిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పైదాడులలో ఆమెతోపాటు కావలిఎక్సైజ్ సిబ్బందిఉన్నారు.

# ప్రసాదంపాడు గ్రామంలో రికార్డు స్థాయిలో టిడిపి సభ్యత్వ నమోదు



ప్రసాదంపాడు: (శుభోదయం న్యూస్) : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం గన్నవరం నియోజకవర్గం, ప్రసాదంపాడు గ్రామంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి, ప్రసాదంపాడు గ్రామ ఉపసర్పంచ్ గూడవల్లి నరసింహారావు (నరసయ్య) ఆద్వర్యంలో శరవేగంగా సాగుతుంది. ఈ క్రమంలో ఈరోజు 7 వేల మార్కును అధిగమించి కృష్ణాజిల్లా పరిదిలో అత్యధిక సభ్యత్వాలను నమోదు చేసిన గ్రామంగా ప్రసాదంపాడు రికార్డు నెలకొల్పడం జరిగింది.ఈ సందర్భంగా గూడవల్లి నరసింహారావు (నరసయ్య) మాట్లాడుతూ ప్రసాదంపాడు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో కృషిచేయడం వలనే ఈ ఘనత సాధించగలిగామని తెలియజేస్తూ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలందరిని పేరు పేరున అభినందించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సుపరిపాలనను మెచ్చి తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి టిడిపి సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని, గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి అనుసరిస్తున్న విధానాలను, సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి వివరిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రజలు స్వచ్ఛందంగా రూ. 100 చెల్లించి టిడిపి సభ్యత్వం స్వీకరిస్తున్నారని, కార్యకర్తలకు మెరుగైన సంక్షేమం, ప్రమాధ భీమా సౌకర్యం కల్పించేందుకే ఈ నిధులను వినియోగించనున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బొప్పన హరికృష్ణ, దాసరి గోకుల్ సాయి, గూడవల్లి రవీంద్రబాబు, దాసరి మహేష్, పోక కిరణ్, వెలగపూడి తేజ, గూడవల్లి శివనాగేశ్వరరావు, టింకు, నెక్కంటి శ్రీదేవి, దాసరి శ్వేత, విజ్జి రామారావు, నూతి సుభాషిణి, లావణ్య, గద్దె శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పత్రాలు సరి లేని వాహనాలకు చలానాలు విధించిన సింగరాయకొండ ఎస్సై మహేంద్ర




సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):– సింగరాయకొండ ఎస్సై మహేంద్ర రోడ్డు భద్రతను మెరుగుపరచడం కోసం పత్రాలు సరిగా లేని వాహనాలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారించారు. రోడ్లపై నిబంధనలు పాటించని వాహనదారులపై చలానాలు విధిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. పత్రాలు లేని వాహనాలు ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరమని గుర్తుచేస్తూ, ప్రజలకు నిబంధనలు పాటించే ప్రాధాన్యతను తెలియజేస్తున్నారు.ప్రతి వాహనదారుడూ తమ వాహనానికి సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అధికారులు సూచించారు. చట్టాన్ని పాటించడమే రోడ్డు భద్రతను పటిష్ఠం చేయడంలో కీలకమైన పాత్రను పోషిస్తుందని, నిబంధనలను ఉల్లంఘించే వారికి జరిమానాలు విధించడం ద్వారా ప్రజల్లో చట్టపట్ల అవగాహన పెంచాలని ఎస్సై మహేంద్ర సూచించారు. రోడ్డు భద్రతకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## గాయత్రి విద్యానికేతన్ లోమ్యాథ్స్ ఎక్స్ పో



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) డిసెంబర్–21: ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్. కరెస్పాండెంట్ రజనీ దేవి లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రదర్శనలో పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 200 కు పైగా గణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నమూనాలను ఆసక్తిగా పరిశీలించి. నమూనాల పని విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఆసక్తికర పజిల్స్. ఆటలు ఆడి పిల్లలను అనందపరిచారు. ఈ ఎగ్జిబిషన్ లో ట్రిగొనమెట్రీ పార్క్. జామెట్రీ పార్క్. కాసినో గేమ్. పైథాగరస్ సిద్ధాంతం నమూనా. పలు జ్యామితీయ




ఘాతాంకాల నమూనాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ మన భారతీయుడు కావడం మన అందరికీ గర్వకారణం అనీ. ఆయన ప్రతిపాదించిన పలు సిద్ధాంతాలు నేటికీ కూడా గణిత శాస్త్రవేత్తలు నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారని. ఆయన గణిత శాస్త్రమునకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు రాయల్ ఫెలోషిప్ ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. అనంతరం చాలా చక్కనైన గణిత నమూనాలను రూపొందించి. వాటిని వివరించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ. ఈ గణిత ఎగ్జిబిషన్ ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు రజియుద్దీన్. రాజ్ కుమార్. నవ్య, సుష్మలత లను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ నెంబర్ అయిన 1729 ఆకృతిలో కూర్చొని నెంబర్ ని ఫామ్ చేయడం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్. ఉపాధ్యాయ బృందం. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మెతుకుసీమ గిరిజన బిడ్డలకు దక్కిన అపూర్వ గౌరవం






నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్ కు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం చేసిన పాపన్నపేట విద్యార్థులు

పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి (శుభోదయం న్యూస్) : వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలు విలువలు అందరికీ విస్తరించాలన్న ఉద్దేశంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మధ్య ప్రదేశ్ లోని భోపాల్ లో నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్ ను డిసెంబర్ 21 ,22 తేదీలలో నిర్వహించడం జరిగింది. ఈ సాంస్కృతిక వేడుకకు తెలంగాణ రాష్ట్రం నుండి మెదక్ జిల్లా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు గిరిజన సంప్రదాయాన్ని నృత్య రూపంలో ప్రదర్శించారు .చక్కని వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఎలాంటి రికార్డింగ్ ను వాడకుండా విద్యార్థులే వాయిద్యాలను వాయిస్తూ, సేవాలాల్ పాట పాడుతూ తీజ్ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రదర్శించారు. వారి వెంట రాష్ట్ర కల్చరర్ కో ఆర్డినేటర్ గిరి ,ఈ నృత్యానికి కొరియోగ్రఫీ చేసిన తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్ , ఉపాధ్యాయులు కృష్ణ కాంత్ , ఇందిర ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి లో నృత్య ప్రదర్శన చేసే అవకాశం రావడం పాఠశాలకు దక్కిన అపూర్వమైన గౌరవమని అన్నారు. .జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి రాదాకిషన్ ,ఏఎంవో సుదర్శన మూర్తి ,మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి ,మండల విద్యాభిమానులు అభినందించారు.

# అట్టహాసంగా జరిగిన సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య ప్రమాణ స్వీకార మహోత్సవం

### చుంచు కొండయ్యకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు





ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ గా ఎన్నికై శనివారం ప్రమాణ స్వీకారం చేసిన చుంచు కొండయ్యను, వైస్ సూపర్ చైర్మన్ గా ఎన్నికైన మొరబోయిన నరసింహారావు లను పలువురు టిడిపి నాయకులు కూటమి నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పెద్ద బాధ్యతను అప్పగించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

# హెూమ్ మంత్రి అమిత్షా రాజీనామా చేయాలి : దళిత ప్రజా సంఘాల డిమాండ్




సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): భారతపార్లమెంట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దళిత,ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించారు.హెూంమంత్రి అమీత్ షాను రాజీనామా చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాయి. సింగరాయకొండ మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ కేంద్ర హెూం మంత్రి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశిస్తూ అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పులగర కృష్ణయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా భారత పార్లమెంట్ లో రెండు రోజులు చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ ను అంబేద్కర్,అంబేద్కర్ అంటూ స్మరించటం ఫ్యాషన్ అయిపోయింది. ఆ పేరు బదులు దేవుని స్మరిస్తే ఏడు తరాల సరిపడు స్వర్గంలో స్థానం లభిస్తుందని మాట్లాడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించాడు,అత్యంత దుర్మార్గంగా అవమానించాడు. అంటే హెూం మంత్రి అమిత్ షా స్పష్టంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల తన వ్యతిరేకతను ప్రకటించాడు. అందువలన అమిత్ షాను రాజీనామా చేయవలసిందిగా,క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయా ల ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఆర్, మోహన్. పులగర కృష్ణయ్య, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్,రాజశేఖర్. ఊళ్ళపాలెం మాజీ సర్పంచ్ ఆరేటి లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకుడు నాగేశ్వరరావు, చో ప్పర వెంకన్న, పెరికల, సునీల్ కుమార్,రామకోటయ్య, అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కె ,నాంచార్లు, ముస్లిం మైనార్టీ స్క్ . సుల్తాన్.,దమ్మాల నాగేశ్వరరావు, కె భాస్కర్, వై ఉజ్వల్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక యాదవ్ వీధి జంక్షన్ నందు చర్చికి అనుమతులు ఇవ్వద్దు.....

### బొబ్బిలి మున్సిపాలిటీ లో గల 13 .14 వార్డు ప్రజలు డిమాండ్...



బొబ్బిలి, (శుభోదయం న్యూస్): స్థానిక యాదవ్ వీధి జంక్షన్ నందు ఉన్న ఎల్లమ్మ తల్లి పోతన ఆలయం ఎదురుగా చర్చి నిర్మించడానికి ఎన్ ఓ సి నో అబ్జెక్షన్ అనుమతి పత్రం గురించి సదరు కొందరు వ్యక్తులు ఎమ్మార్వో గారిని అనుమతులు కోరారని తెలియడంతో 15వ వార్డు 13వ వార్డు పెద్దలు ప్రజలు ఎమ్మార్వో



గారిని కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు పువ్వల శ్రీనివాసరావు గారు ఎమ్మార్వో గారికి వినతి ఇవ్వడం జరిగింది 150 సంవత్సరాలు పైగా చరిత్ర ఉన్న శ్రీ ఎల్లమ్మ తల్లి చెల్లి పోతన ఆలయం ఎదురుగా చర్చి నిర్మించడం సమన్యాసం కాదని అలాగే నిర్మించాలనుకున్న ప్రాంగణం అక్కడ ఉండే ప్రజలకి ఆరోగ్యపరమైన సమస్యలపై సేవా కార్యక్రమం చేయడానికి దాతలు ఇవ్వడం జరిగింది కానీ ఇప్పుడు ఆ స్థలాన్ని చర్చి నిర్మాణం కొరకు ఉపయోగించడం ఆ రెండు వార్డులో ఉండే స్థానికులు వ్యతిరేకిస్తున్నారు కావున అనుమతులు ఇవ్వకూడదని స్థానిక పెద్దలు ప్రజలు కోరుతున్నారని ఆయన తెలియజేశారు అనంతరం సాయంత్రం ఐదు గంటలకి ఇరువార్డుల ప్రజలతో 500 మందితో సభ నిర్వహించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే గారికి మరియు ఎంపీ గారికి వినతి ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గొర్రెల అంకుల్ అలాగే రెండు వార్డుల పెద్దలు కోరాడ రాంబాబు కోరాడ రవికుమార్ బట్ట శివ మోహన్ రవి పొట్టేలు రవి అనిల్ కుమార్ సాయికిరణ్ యాదవ్ ప్రజలు పాల్గొన్నారు.

## వై.యస్. జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సాక్షిగా తప్పు చేసిన ప్రతి ఒక్కరు శిక్షించబడతారు: నేదురుమల్లి



డక్కిలి, మండల రిపోర్టర్ – వీసీ సుబ్బారాయుడు (శుభోదయం న్యూస్):వైఎస్ఆర్సిపి కార్యకర్త తంగా పేచీ రాజు పై పోలీసులు అక్రమ కేసులు సమంజసం కాదని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో ఎంజెఆర్ భవనంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదరమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పల్పడడం సరికాదన్నారు. పేచిరాజు అరెస్టుకు గల కారణాలను పోలీసులు తెలియజేయకుండా ఉంచడం, పోలీస్ స్టేషన్ కి తమ కార్యకర్తలను, కుటుంబ సభ్యులను రానీయకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. పెచీ రాజ్ చేసిన నేరమేమిటో చెప్పాల్సిన అవసరం పోలీసులకు ఉందని ఎటువంటి సమాచారము లేకుండా బడా కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు తెల్లవారుజామున నాలుగు గంటలకే పేజీ రాజు ఇంటి వద్దకు వచ్చి పోలీసులు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆరోపించారు. పెచిరాజు అరెస్టుపై పోలీసులు వ్యవహరించిన తీరును జిల్లా ఎస్పీ, డీజీపీ, హ్యూమన్ రైట్స్ కమిషనర్ కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించాలని చూస్తే ఎవరిని వదిలిపెట్టబోయేది లేదని స్పష్టం చేశారు. పోలీసులు చేసిన వ్యవహార శైలికి ఉన్నత అధికారులకు జవాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వైయస్ఆర్సీపీ కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## నూజివీడు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో టిడిపి సభ్యత్వం



నూజివీడు, (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా నూజివీడు డివిజన్ పరిధిలోని ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన ఉప్పలపాటి గణేష్ టిడిపి యువ నాయకులు టిడిపి సభ్యత్వం చేయడంలో నూజివీడు నియోజకవర్గంలోని రికార్డు స్థాయిలో టిడిపి సభ్యత్వం సేకరించారు అంతేకాకుండా నూజివీడు డివిజన్లో టిడిపికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా చురుగ్గా పాల్గొనడం ప్రజలతో కలవడం కష్టాల్లో పాలు పంచుకోవడం తన వంతు సాయం చేయడం అతని నైజం ముసునూరు మండలంలో విజన్ ఉన్న నాయకుడు ఉప్పలపాటి గణేష్ త్వరలో గణేష్ ని టిడిపి మండల అధ్యక్షులుగా నియమించాలని యువత కోరుకుంటున్నారు.

## ఉచిత చెవి ముక్కు గొంతు ఆపరేషన్ల వైద్య శిబిరం



చీరాల, (శుభోదయం న్యూస్):తెల్ల కార్డు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేయబడును. డిసెంబర్ 22వ తారీకు ఆదివారం చీరాల లో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో చెవి ముక్కు గొంతు వైద్య శిబిరం నిర్వహించబడును ఈ వైద్య శిబిరంలో ప్రముఖ ఈఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ సందీప్ వేము పాల్గొనదరు.ముక్కు చెవి గొంతు సమస్యలతో బాధపడేవారు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవలసిందిగా తెలుపుతున్నాము. స్పెషలిస్ట్ డాక్టర్ సందీప్ గారు ప్రతి ఆదివారం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ అందుబాటులో ఉండేదరు మీ డాక్టర్ తాడివలస దేవరాజు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ చీరాల .ఉచిత చెవి ముక్కు గొంతు ఆపరేషన్ల వైద్య శిబిరం వివరాలకు సంప్రదించండి 789 789 0737.

శుభోదయం

సంపాదకీయం

# మను'వాదం' బద్ధలైన వేళ!

## (విశ్లేషణ)

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్ఛరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. 75 ఏండ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని విపక్షాలు డిమాండు చేశాయి. పార్లమెంటు బయట పెద్దఎత్తున నిరసన తెలిపాయి. బుధ, గురువారాల్లో కూడా పార్లమెంటులోనూ, దేశవ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. 'అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టు కున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బీజేపీ అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటు. తగుదునమ్మా అని ప్రధాని మోడీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట. అమిత్‌షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని, అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి స్థానం లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదుబీ కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్‌పూర్ ఆర్‌ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్లు జాతీయజెండాను గుర్తించలేదు. అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్‌సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బీజేపీ ఎంపీలు బాహాటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటితో వెక్కిరించిన తీరుగానే బీజేపీ అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటంబీ రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి. మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బీజేపీగణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగులు మార్చే నటనా విన్యాసాలు చేయడంబీ అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటు. వర్ణవ్యవస్థ విషవలయం నుంచి దేశం బయటపడాలన్న ఆధునాతన ఆచరణ అంబేద్కర్‌దైతే, దేశాన్ని మళ్లీ వెయ్యి పడగల విషపు నాగు నీడలోకి లాక్కుపోవడమే బీజేపీ సనాతన పన్నాగం. ఈ రెండింటి మధ్య ఆకాశానికి, అధ:పాతాళానికి ఉన్నంత అంతరం ఉన్నది. ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనం లోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హోంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలి.

# ఘాటైన విమర్శలు, తోపులాటలు, గాయాలు..
# చరిత్రలో నిలిచిపోనున్న శీతాకాల పార్లమెంటు సమావేశాలు

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు అలా ముగిశాయి. విపక్షాల ఆందోళనలతో నెల రోజులు ఉభయసభలు అట్టుడికాయి. కానీ నెల రోజులంతా ఒక ఎత్తైతే.. గురువారం జరిగిన తంతు మరో ఎత్తు. 16 బిల్లులు ప్రవేశపెట్టాలని కేంద్రం భావించింది. ఓవైపు రాజ్యంగంపై పదునైన ప్రసంగాలు.. అదానీ వ్యవహారంపై ఘాటైన విమర్శలు.. మధ్యలో తోపులాటలు.. గాయాలు.. ఇలా సాగిన వింటర్ సెషన్స్ ఎట్టకేలకు ముగిసింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు అనూహ్య ఘటనలకు వేదికయ్యాయి. దాదాపు నెల రోజులపాటు జరిగిన సమావేశాల్లో పలు అంశాలపై అధికార విపక్షాల మధ్య తీవ్ర సంవాదం నడిచింది. ఆందోళనల పర్వం కొనసాగింది. పదునైన సంభాషణలకు వేదికైంది. చివరి రోజైన శుక్రవారం కూడా ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులే కనిపించాయి. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీలు నినాదాలు చేశారు. ఇటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి కనిపించడంతో%ౕ%పార్లమెంటు గౌరవాన్ని, సభలో శాంతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సభ్యుడిపైనా ఉందని సభ్యులను శాంతపరిచే ప్రయత్నం చేశారు స్పీకర్ ఓంబిర్లా. సభలో జాతీయ గీతాలాపన పూర్తయిన వెంటనే సభను వాయిదా వేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఇటు రాజ్యసభలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీజేపీసీకి పంపేందుకు ఆమోదముద్ర పడింది. నవంబర్ 15 నుంచి ప్రారంభమైన శీతాకాల సమావేశాల్లో అనేక కీలకపరిణామాలు చోటు చేసుకున్నాయి. అదానీ వ్యవహారంపై విపక్షసభ్యుల ఆందోళనలతో సభ అట్టుడుకుంది. దాదాపు 14రోజుల పాటు అదానీ వ్యవహారంపైనే రచ్చ జరిగింది. దీంతో ఉభయసభల విలువైన సమయం వాయిదాలకే సరిపోయింది. ఇక పార్లమెంట్ చరిత్రలో తొలిసారి రాజ్యసభ చైర్మన్ పై విపక్షాలు అవిశ్వాస తీర్మాన నోటీస్ ఇచ్చాయి. చైర్మన్ జగదీప్ ధన్‌కడ్‌పై విపక్షాల గొంతును నొక్కేస్తున్నారని ఆరోపిస్తూ..ఇండి కూటమి నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చింది. అయితే నో కాన్ఫిడెన్స్ మోషన్‌కు మూవ్ అయ్యేందుకు తగినంత సమయం లేకపోవడం, డాక్యుమెంట్ లోపాలతో సహా విధానపరమైన సమస్యల కారణంగా నో కాన్ఫిడెన్స్ మోషన్ తిరస్కరించబడింది. ఇక అదానీ గ్రూప్ లంచం ఆంరోపణలపై విపక్షాలు విరుచుకుపడుతుంటే.. రివర్స్‌లో సోరోస్ గాంధీ బంధం గురించి ఏమంటారంటూ అధికార పక్షం ఎదురుదాడికి దిగింది. ఇలా అధికార విపక్షాల ఆందోళనలతో ప్రతిరోజూ ఉభయసభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొనేవి. అయితే రాజ్యంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు అవుతున్న సందర్భంగా పార్లమెంట్ లో రెండురోజుల పాటు చర్చ జరిగింది. ఈ రెండ్రోజులు సభ్యులు పూర్తిగా హాజరై రాజ్యాంగంపై తమ అభిప్రాయాలతో పాటు పదునైన ప్రసంగాలు చేశారు. రాజ్యాంగ చర్చలోఅధికార విపక్షాల పరస్పర ఆరోపణలతో సభ వేడెక్కింది. ఇక ఎంతో ఉత్కంఠ రేపిన జమిలీ బిల్లును సభముందుకు తీసుకొచ్చింది మోదీ సర్కార్. దీనిపై విపక్షాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసినా కేంద్రం వెనక్కి తగ్గలేదు. బిల్లును క్షుణ్ణంగా పరిశీలించేందుకు పరిశీలించేందుకు ఓటింగ్ ద్వారా జేపీసీకి పంపేందుకు ఆమోదముద్ర పడింది. ఇక అంబేద్కర్‌పై అమిత్‌షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అంబేద్కర్‌ను అమిత్‌షా అవమానించారంటూ విపక్షాలు దేశవ్యాప్తంగా నిరసనప్రదర్శనలకు పిలుపునిచ్చింది. అమిత్‌షా రాజీనామా చేయాలని.,.జాతికి క్షమాపణ చెప్పాలంటూ విఫక్షాలు భారీ స్థాయిలో ఆందోళనలు చేపట్టాయి. అయితే తాను అంబేద్కర్‌ను అవమానించలేదని కేంద్రమంత్రి అమిత్‌షా వివరణ ఇచ్చారు.అమిత్‌షా వివరణ ఇచ్చినా విపక్షాలు మాత్రం శాంతించలేదు. ఈనెలరోజుల పాటు జరిగన ఆందోళనలు ఓ ఎత్తైతే%ౕ%గురువారం జరిగిన ఆందోళనలు మరోఎత్తు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్



చేస్తూ ప్రతిపక్ష ఇండి కూటమి ఎంపీలు బ్లూకలర్ దుస్తులు, కండువాలతో ఆందోళనకు దిగారు. అంబేద్కర్ ప్లకార్డులు పట్టుకుని అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక, ఇతర ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. జై భీమ్ నినాదాలు చేశారు. మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ఎంపీలు సైతం ప్లకార్డులు పట్టుకుని బాబా సాహెబ్‌ను అవమానించిన కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని నిరసనకు దిగింది.ఇలా పోటాపోటీ ఆందోళనలతో పార్లమెంటు ఆవరణలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. పార్లమెంటు మకరద్వారం వద్ద గోడపైకి ఎక్కి విపక్ష సభ్యులు నిరసన తెలిపారు. ఈసందర్భంలోనే అధికార విపక్షాలు ఎదురుపడడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సభ్యుల మధ్య ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకుంది. ఈతోపులాటలో ఒడిశా బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. రాహుల్ గాంధీ నెట్టడంతోనే తాను పడ్డానని సారంగి తెలిపారు. మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి తనపై పడటంతో కిందపడి గాయపడ్డానని సారంగి తెలిపారు. ఈ తోపులాటలో మరో ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కూ గాయాలయ్యాయి. వెంటనే సారంగితోపాటు ముకేశ్‌నూ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఇద్దరు ఎంపీలు ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మరోవైపు బీజేపీ ఎంపీల ఆరోపణలను రాహుల్ గాంధీ, ఖర్గే తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ లోపలికి వెళ్లనీయకుండా బీజేపీ ఎంపీలు తమను అడ్డగించారని..కర్రలతో తమను బెదిరించేందుకు ప్రయత్నించారని రాహుల్ ఆరోపించారు. ఇటు బీజేపీ ఎంపీలు కూడా కాంగ్రెస్ తీరుపై తీవ్ర ఆరోపణలతో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా పార్లమెంట్‌లో రాహుల్ ఓ గూండాలా ప్రవర్తించారని%ౕ%మహిళా ఎంపీలపైనా ఆయన దురుసుగా ప్రవర్తించినట్లు బీజేపీ మహిళా ఎంపీలు ఆరోపించారు. మేము శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సమయంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మావైపు దూసుకొచ్చారు. మాకు అతి దగ్గరగా వచ్చి నినాదాలు చేయడం మొదలుపెట్టాడు. మమ్మల్ని బెదిరిస్తున్నట్టుగా అతని వ్యవహరించిన తీరు మాకు చాలా ఇబ్బంది కలిగించింది. ముఖ్యంగా మహిళా ఎంపీల దగ్గర రాహుల్ ప్రవర్తించిన తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఓ ఎంపీ..తోటి సభ్యుల పట్ల గౌరవంగా ఉండాలి. ఈరోజు ఇలా జరగడం చాలా బాధాకరంగా ఉంది. అందుకే ఈవిషయంపై రాజ్యసభ చైర్మన్‌కు ఫిర్యాదు చేశామని బీజేపీ ఎంపీలు తెలిపారు.నాగాలాండ్ ఎంపీ ఫాంగ్నాన్ చివరిరోజు రాజ్యసభలో కన్నీరు పెట్టుకుని రాహుల్ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓ మహిళా సభ్యురాలి పట్ల అభ్యంతరంగా ప్రవర్తించడం దారుణమంటూ ఆవేదన వ్యక్తం చేయడంతో రాజ్యసభ చైర్మన్ ఆమెను సముదాయిస్తూ..జరిగిన ఘటనను పరిశీన లో ఉందని తెలిపారు. మరోవైపు చివరిరోజు కూడా కాంగ్రెస్ ఆందోళనలు కొనసాగాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విపక్ష సభ్యులు విజయ్ చౌక్ నుండి పార్లమెంటుకు పాదయాత్ర చేశారు. అయితే పార్లమెంట్ ప్రాంగణంలోనే పోటాపోటీ నిరసనలు చేపట్టడమే కాకుండా ఒకర్నొకరు గాయాలు చేసుకునే రీతిలో ఎంపీలు ఘర్షణకు దిగడం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది.దేశ అత్యున్నత చట్ట సభ అయిన పార్లమెంట్ ప్రాంగణంలో హుందాగా ఉండాల్సిన ఎంపీలు ఇలా పరస్పరం తోసుకుని గాయాలపాలవ్వడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిపై సీరియస్ అయిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై పార్లమెంట్ గేట్ వద్ద ఎలాంటి నిరసనలు చేయకుండా నిషేధాజ్ఞలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీలను హెచ్చరించారు లోక్‌సభ స్పీకర్

# ఇక పై నో బెనిఫిట్ షోస్.. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ ఫైర్


పుష్ప టు బెనిఫిట్ షో సందర్భంగా డిసెంబర్ 4న సంధ్యా థియేటర్ తొక్కిసలాటలో చనిపోయిన రేవతి ఘటన పై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా స్పందించారు. ఘటనపై ముఖ్యమంత్రిని వివరణ కోరగా అసలు సంధ్య థియేటర్ ఘటనలో ఏం జరిగిందో పూసకొచ్చినట్టుగా వివరించారు. దాంతో పాటుగానే సినిమా ఇండస్ట్రీ పెద్దలపై కూడా సీఎం కామెంట్ చేశాడు. సినిమా రంగ అభివృద్ధికి ప్రోత్సాహం చేస్తాం అంటూనే ..ప్రజల ప్రాణాలతో చెలగాడితే ఎట్టి పరిస్థితుల్లో సీఎం కుర్చీలో కూర్చున్నంతవరకు ఒప్పుకునేది లేదంటూ సినిమా ఇండస్ట్రీకి స్ట్రీట్ వార్నింగ్ ఇచ్చారు సీఎం రేవంత్. ఆ వెంటనే సినీ నటుగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో టికెట్ల రేట్ల పెంపులను బెనిఫిట్ షో లను బ్యాన్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. అయితే ప్రభుత్వ ఈ నిర్ణయం పై ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ మద్దతు తెలపడం విశేషం. సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు అనుమతి ఇవ్వలేదు%ౕ%అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్ కు వెళ్లారు%ౕ%అతను కేవలం థియేటర్ కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు%ౕ%కానీ థియేటర్ కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు.. దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో తల్లి రేవతి చనిపోయింది. ఆమె కొడుకు



కోమాలోకి వెళ్ళాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు.. బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది.. హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా.. శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదు. బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు.. అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు. ఈ నేపథ్యంలో హీరోపై , యాజమాన్యం పై పోలీసులు కేసు పెట్టారు.. బాధ్యత రహితంగా సమాధానాలు ఇవ్వడం వల్లే పోలీసులు వారి విధి నిర్వహించారు.. ఈ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయి. తన కొడుకు ఆ హీరో అభిమాని అని కొడుకు కోసం ఒక్కో టికెట్ రూ.3వేల చొప్పున రూ.12వేలు పెట్టి ఆ కుటుంబం సినిమా టికెట్లు కొన్నారు. థియేటర్ లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని, ఆ పిల్లవాన్ని హీరో పరామర్శించలేదు. అలాంటి మానవత్వం లేని వాళ్ళను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. చావుకు కారణమైన వారిని పోలీస్ స్టేషన్ కు పిలిస్తే.. తప్పు పట్టి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ఎంతో నీచమైన భాష వాడారు.. సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి మా ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది. ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం.. సినీ,సిరాజకీయ ప్రముఖులకు ప్రత్యేక చట్టం ఏమైనా చేస్తారా..? అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగానికి లోబడే మా ప్రభుత్వం నడుచుకుంటోంది. జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో.. బాధిత కుటుంబాన్ని ఒక్కరైనా కలిసారా..? సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు ఏం కోరుకుంటున్నరో తెలియడం లేదు.. వ్యాపారాలు చేసుకోండి%ౕ% కానీ ప్రాణాలతో చేలాగాటమాడటానికి మేం ఒప్పుకోము. మేం అధికారంలో ఉన్నంత కాలం అలాంటి ఆటలు సాగవు..

# కాళేశ్వరం విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..!

తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యమంటూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు. లక్ష ఎకరాలకు ఏమో కానీ.. కనీసం ఒక్క ఎకరానికి సైతం ప్రాజెక్టు నీరందించలేక చతికిలపడింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రాజెక్టు పిల్లర్స్ కుంగిపోవడం కలకలం రేపింది. / ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులోని లోపాలను గుర్తించి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు రిటైర్డ్ జడ్జితో కమిషన్‌ను ఏర్పాటుచేసింది. దీంతో గత కొన్ని నెలలుగా కమిషన్ విచారణ కొనసాగిస్తోంది. అప్పటి ప్రభుత్వంలోని నీటి పారుదల శాఖ అధికారులను, ఐఏఎస్‌లను విచారించింది. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను ఆరా తీసింది. ఒక పొలిటికల్ లీడర్లను మినహాయిస్తే అప్పటి ప్రభుత్వంలో




భాగస్వాములుగా అందరు అధికారులను విచారిస్తూ వస్తోంది. ఈఎన్సీతో సహా సీఈ తదితర చీఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను ఎంక్వయిరీ చేసింది. ఇదే క్రమంలో కేంద్ర జలశక్తి శాఖ సలహాదారుడు వెదిరె శ్రీరామ్ కమిషన్ పీసీ ఘోష్ ఎదుట మరోసారి విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంచలన విషయాలను వెల్లడించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం డిజైన్లకు కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఆమోదం లేదని వెల్లడించారు. ఏ ప్రాజెక్టు నిర్మించాలన్నా ముందుగా సరైన ఇన్వెస్టిగేషన్లు జరగాలని, ఆ ఫలితాల ఆధారంగానే డిజైన్లు చేసి నిర్మాణం జరగాల్సి ఉందని తెలిపారు. కానీ.. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో ఇవేమీ జరగలేదని చెప్పారు. కాళేశ్వరం అనుమతుల కోసం కేంద్ర జలవనరుల సంఘానికి సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ రాసిన లేఖను సాక్ష్యంగా గతంలో శ్రీరామ్ సమర్పించారు. ఆ లేఖలో భారీగా వ్యత్యాసాలు ఉన్నట్లు కమిషన్ గుర్తించింది. దాంతో శ్రీరామ్‌ను విచారణకు పిలిచింది. ఏ అధికారంలో అధికారిక పత్రాలను సంపాదించారని ప్రశ్నించగా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాల్లో భాగంగా సంపాదించినట్లు వెల్లడించారు. అవన్నీ పబ్లిక్ డాక్యుమెంట్లే అంటూ ఆన్సర్ ఇచ్చారు. డిజైన్లకు అవసరమైన వివరాలను అప్పటి ప్రభుత్వం సీడీఓకు ఇవ్వలేదని చెప్పారు. వెదిరె శ్రీరామ్ ఇంకా చెప్పారంటే.. నిర్మాణం తరువాత ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ పనులు జరగలేదని తెలిపారు. 2019లో వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత మేడిగడ్డ బ్యారేజీ దిగువ భాగంలో సీసీ బ్లాకులు చెల్లాచెదురైనట్లు గుర్తించామన్నారు. వాటిని అప్పుడే సరిచేయాల్సి ఉండగా.. అలా చేయలేదని తెలిపారు. ఈ విషయమై నిర్మాణ సంస్థ, అధికారుల మధ్య చర్చలు జరిగినా పనులు చేపట్టలేదని చెప్పారు. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ప్రకారం మూడు బ్యారేజీల్లోనూ ఓఅండ్ఎం నిధులు వెచ్చించిన దాఖలాలు లేవని, పునాదుల నుంచి ఇసుకంతా జారి మేడిగడ్డ కుంగిందన్నారు. అన్నారం, సుందిళ్లలో సీపేజీలు ఏర్పడినట్లు తెలిపారు. ప్రతిపాదిత ప్రదేశాలకు 2.2 కిలోమీటర్ల దూరంలో సుందిళ్ల, 5.4 కిలోమీటర్ల దూరంలో అన్నారం బ్యారేజీని నిర్మించినట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఒకచోట జరిగితే.. బ్యారేజీలు మరోచోట జరిగాయన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత సీడబ్ల్యూసీ చెప్పినా అప్పటి సీఎం నిర్ణయం మేరకే తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టలేదని తెలిపారు. డీపీఆర్‌ను సీడబ్ల్యూసీ ఆమోదించడానికి ముందే బ్యారేజీల నిర్మాణం ప్రారంభించినట్లు శ్రీరామ్ తెలిపారు. రుణ సమీకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు కనిపించిందని శ్రీరామ్ తెలిపారు. కార్పొరేట్ బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు రుణం తీసుకున్నారని.. కానీ ప్రాజెక్టు నుంచి వస్తున్న లాభాలు మాత్రం శూన్యం అని తెలిపారు. తాను జలశక్తి సలహాదారుగా పనిచేస్తున్నానని, కాళేశ్వరానికి సంబంధించిన పలు మీటింగ్సులో పాల్గొన్నానని, ఆ హోదాలోనే సీడబ్ల్యూసీ నుంచి లేఖ తీసుకున్నానని తెలిపారు. శ్రీరామ్‌తోపాటే ఎమ్మెల్సీ కోదండరామ్‌ను సైతం కమిషన్ విచారించింది. అఫిడవిట్ దాఖలు చేసే విధానం ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. తొందరపాటుతో కాళేశ్వరం కట్టారని, ఇది తెలంగాణ గుదిబండగా మారిందని కోదండరామ్ తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో తన పాత్ర లేదని, కొంత కాలం మాత్రమే నీటిపారుల శాఖ బాధ్యతలు చూశానని రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ వెల్లడించారు.

## ఇకపై రాష్ట్రంలో ఎలాంటి బెనిఫిట్ షో లు ఉండవు



తెలంగాణ : 'పుష్ప2: ది రూల్' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని స్పష్టం చేశారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదని వెల్లడించారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు.

## అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపు




న్యూఢిల్లీ : కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 24న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. 'బాబా సాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్' పేరుతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్ వెల్లడించారు. ఈ నెల 24వ తేదీ (మంగళవారం)న అన్ని జిల్లాల్లో ఈ నిరసనలు జరుగుతాయని, ఈ నిరసనల్లో అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన అన్ని పార్టీ నేతలకు సర్క్యులర్ పంపినట్లు ఆయన తెలిపారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జిల్లా మెజిస్ట్రేట్‌లకు మెమోరాండం సమర్పించే వరకు ఈ మార్చ్ కొనసాగుతుందని వేణుగోపాల్ తెలిపారు. కాగా, మరోవైపు షా వ్యాఖ్యలపై అఖిలపక్ష పార్లమెంటు సభ్యులు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సభ్యులు తమ నియోజకవర్గాల్లో డిసెంబర్ 22, 23 తేదీల్లో మీడియా సమావేశాల్ని నిర్వహించబోతున్నారని వేణుగోపాల్ పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో రాజ్యసభలో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా రాజ్యాంగం 75 పూర్తైన సందర్భంగా జరిగిన చర్చలో మాట్లాడుతూ.. 'అంబేద్కర్ అనడం ఫ్యాషన్ అయింది. అంబేద్కర్ అంబేద్కర్.. అని పదేపదే జపం చేసే బదులు.. భగవంతుని పేరుని తలచుకుంటే స్వర్గంలో స్థానం సంపాదిస్తారు' అని కాంగ్రెస్ నేతల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దీంతో అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, ఆయన పదవికి రాజీనామా చేయాలని ఇండియా బ్లాక్ నేతలు డిమాండ్ చేశారు. పార్లమెంటు సమావేశాలు నిన్నటితో (డిసెంబర్ 20) ముగిసినప్పటికీ.. అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్, ఇతర పార్టీలు నిరసనలు చేస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ సమ్మాన్ మార్చ్‌నకి పిలుపునిచ్చింది.

## రైతు భరోసాపై అనుమానాలు అవసరం లేదు




తెలంగాణ : రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేడు ఏడో రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పై మాట్లాడారు. రైతు సమాజాన్ని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం ముందుంటుందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. సాగులో లేని భూములకు వాళ్లు రైతు బంధు ఇచ్చారని ఆరోపించారు. రూ.22,600 కోట్లు దీని ద్వారా ఆయాచిత లబ్ధి చేశారని అన్నారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకు కూడా రైతు బంధు ఇచ్చారని చెప్పారు. " మనం రాళ్లకు, గుట్టలకు ఇద్దామా ? " అని ప్రశ్నించారు. భూముల్లో రహదారి వెళ్తే దానికీ రైతుబంధు జమ చేశారని రేవంత్ రెడ్డి తెలిపారు.

## నివాస భవనంలో చెలరేగిన మంటలు.. నలుగురు మృతి



దేవాస్ : మధ్యప్రదేశ్‌లో దేవాస్‌లోని నయన్‌పూర్ ప్రాంతంలో ఓ నివాస భవనంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం వల్ల ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అగ్నికి ఆహుతి అయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు అని పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నహర్ దర్వాజా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి మంజు యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. 'శనివారం జరిగిన ఈ ఘటన నయాపురా ప్రాంతంలో జరిగింది. బహుళ అంతస్తుల భవనంలో దినేష్, ఆయన భార్య గాయత్రి, తన ఇద్దరు పిల్లలు ఇషికా, చిరాగ్‌లతో నివాసమంటున్నారు. దినేష్‌గా కార్పెంటర్ పనిచేస్తూనే ఓ పాల డైరీని నిర్వహిస్తున్నారు. బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో పాలడైరీని నడిపిస్తున్నారు. అదే భవనంలో పై అంతస్తులో వారు నివాసముంటున్నారు. షార్ట్ సర్క్యూట్ వల్ల భవనంలో మంటలు చెలరేగి వారంతా మంటల్లో చిక్కుకుని మృతి చెందినట్లు ప్రాథమికంగా అంచనా వేశాం. ఈ ఘటనపై పోలీసు బృందం దర్యాప్తు ప్రారంభించింది. మృతదేహాలను పోలీసులు వెలికితీశారు' అని ఆమె అన్నారు. ఈ ఘటనా స్థలానికి పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) పునీత్ గెహ్లాట్ చేరుకున్నారు.

## ప్రకాశం జిల్లాలో స్వల్ప భూకంపం




తాళ్లూరు (ప్రకాశం) : ఏపీలో మరోసారి స్వల్ప భూకంపం సంభవించింది. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలంలో శనివారం ఉదయం స్వల్ప భూప్రకంపనలు నమోదయాయి. శంకరాపురం, పోలవరం, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు, మారెళ్ల, తూర్పుకంభంపాడులో భూమి కంపించింది. ముండ్లమూరు పాఠశాల నుంచి విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఉద్యోగులు బయటకు వచ్చారు. తాళ్లూరు మండలంలో స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి. తాళ్లూరు, గంగవరం, రామభద్రాపురం, ఇతర గ్రామాల్లో రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. ఇటీవల తెలుగు రాష్ట్రాలలో భూకంపం వచ్చిన సంగతి విదితమే.

# కుదుపు రేపే నిర్ణయం




భారత క్రికెట్ రంగంలో బుధవారం ఉరుము లేని పిడుగు పడింది. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా భారత జట్టు అయిదు టెస్టులు ఆడుతుండగా సిరీస్ మధ్యలోనే అగ్రశ్రేణి భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన రిటైర్మెంట్ ప్రకటించడం అనేకమందిని ఆశ్చర్యపరిచింది. ఆస్ట్రేలియాలో బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లోని మూడో టెస్ట్‌తో పాటు అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ సైతం ముగిసింది. సంచలనం రేపిన ఈ వార్త పలు అనుమానాలు, ఊహాగానాలకు కూడా తెర తీసింది. తాజాగా పెర్త్, బ్రిస్బేన్ మ్యాచ్‌లలో తుది జట్టులో స్థానం దక్కకపోవడంతో అశ్విన్ స్వచ్ఛందంగా ఆట నుంచి రిటైర్ అవుతున్నట్టు ప్రకటించారు. 'సిరీస్‌లో ఇప్పుడు నా అవసరం లేనట్టయితే, ఆటకు గుడ్‌బై చెప్పేస్తాను' అంటూ రిటైర్మెంట్‌కు ముందు భారత కెప్టెన్ రోహిత్ శర్మకు ఆయన తేల్చిచెప్పేశారు. 'ఆడే సత్తా నాలో ఇంకా మిగిలే ఉంది. బహుశా, (ఐపీఎల్ లాంటి) క్లబ్%-%స్థాయి క్రికెట్‌లో దాన్ని చూపుతాను. భారత జట్టు తరఫున ఆడడం మాత్రం ఇదే ఆఖరి రోజు' అన్న అశ్విన్ ప్రకటన క్రికెట్ అభిమానులు జీర్ణించుకోలేని విషయమే. మొత్తం 106 టెస్టుల్లో 537 వికెట్లు సాధించిన అశ్విన్ అత్యధిక వికెట్లు పడగొట్టిన రెండో భారత క్రికెటర్. 132 మ్యాచ్‌లలో 619 వికెట్లు సాధించిన నిన్నటి తరం అగ్రశ్రేణి స్పిన్నర్ అనిల్ కుంబ్లే తరువాత అలా ద్వితీయ స్థానంలో నిలిచారు అశ్విన్. బంతితోనే కాదు... బ్యాట్‌తోనూ అరడజను శతకాలు, 14 అర్ధ శతకాలతో 3,503 పరుగులు సాధించిన ఘనత ఆయనది. ఇంకా చెప్పాలంటే, గత 14 ఏళ్ళ పైచిలుకు కాలంలో స్వదేశంలో భారత జట్టు తిరుగులేని శక్తిగా ఎదగడం వెనుక ఈ తమిళ తంబి కీలక పాత్రధారి. ఈ ఏడాది బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఆయన ఏకంగా 11వ సారి మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికై, ప్రపంచ రికార్డును సమం చేశారు. బరిలో ఓర్పు, బంతి విసరడంలో నేర్పు, ప్రత్యర్థిని బోల్తా కొట్టించడంలో నైపుణ్యం ఉన్న తెలివైన ఆటగాడాయన. అందుకే, ఆటలో ఈ అగ్రశ్రేణి ఆఫ్ స్పిన్నర్ చూపే ప్రతిభకు ప్రేక్షకులు జేజేలు పలికారు. ప్రస్తుత భారత జట్టు బౌలర్లలో ప్రత్యేకంగా నిలిచారు. ఏ క్రికెటరైనా విదేశాల్లో కాకుండా సొంతగడ్డపై ఆటకు స్వస్తి పలకాలనుకుంటారు. అది సర్వసాధారణం. ఎందుకంటే, స్వదేశంలో సొంత క్రీడాభిమానుల జయజయ ధ్వానాల మధ్య ఘనంగా వీడ్కోలు పలకవచ్చని భావిస్తారు. కానీ, అశ్విన్ అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరించారు. దానికి కారణాలు లేకపోలేదు. ఆడే సత్తా ఉన్న ఏ క్రీడాకారుడైనా బరిలో ఉండాలనుకుంటాడే తప్ప, అవకాశం కోసం నిరీక్షిస్తూ బెంచ్ మీద కూర్చొనే జాబితాలో చేరాలనుకోడు. అది ఎవరికైనా బాధాకరమే. అలాంటిది... టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఆరు టెస్ట్ సెంచరీలు, 500కు పైగా వికెట్లు తీసుకొన్న ఏకైక క్రికెటర్‌కు తరచూ అలాంటి అనుభవం ఎదురైతే? అది మరింత బాధ కలిగిస్తుంది. 38 ఏళ్ళ వయస్సులో, కెరీర్‌లో కాలం కరిగిపోతున్న వేళ... అశ్విన్‌కు అది అవమానమూ అనిపించింది. భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా సిరీస్‌లో మధ్యలో ఆయన హఠాత్తుగా తన రిటైర్మెంట్ ప్రకటించారనుకోవాలి. సరిగ్గా పదేళ్ళ క్రితం 2014 డిసెంబర్‌లో మరో అగ్రశ్రేణి భారత క్రికెటర్ ధోనీ సైతం ఇలాగే ఆటకు అల్విదా చెప్పారు. ఈ వాస్తవ పరిణామాలన్నీ గమనిస్తూ, క్షేత్రస్థాయి అంశాలను గమనంలోకి తీసుకున్న వారికి మాత్రం అశ్విన్ నిర్ణయం మరీ దిగ్భ్రాంతికరంగా తోచదు. అదే సమయంలో జీవితంలో, ఆటలో అత్యంత కఠినమైన ఈ నిర్ణయం తీసుకుంటున్నప్పుడు కూడా విమర్శల జోలికి పోకుండా, పక్కా జెంటిల్మన్‌గానే వ్యవహరిస్తూ అశ్విన్ తన నిర్ణయాన్ని ప్రకటించడం చెప్పుకోదగ్గ విషయం. ఆస్ట్రేలియా సిరీస్‌లోని తొలి మూడు టెస్టుల్లో అడిలైడ్‌లోని రెండో టెస్ట్‌లో మాత్రమే అశ్విన్‌కు జట్టులో స్థానం దక్కింది. ప్రతిభావంతుడైన పాతికేళ్ళ వాషింగ్టన్ సుందర్ అంతకంతకూ ముందు కొస్తూ, అశ్విన్‌ను పక్కకు జరిపి జట్టులో చోటు సంపాదించుకుంటూ పోతున్నారు. ఫలితంగా అశ్విన్ హుందాగానే పక్కకు తప్పుకున్నారు. వికెట్లు పడగొట్టడంలో పేరున్న ఈ స్పిన్నర్ నిర్ణయం 'వ్యక్తిగతం' అని రోహిత్ శర్మ చెప్పారు కానీ రిటైర్మెంట్ ప్రకటన అనంతరం విలేఖరుల ప్రశ్నలు వద్దని అశ్విన్ సున్నితంగానే తప్పుకోవడంతో కంటికి కనిపించని కథలున్నాయనే వాదనకు బలం చేకూరింది. అయితే, అశ్విన్ ఆది నుంచి జట్టు సమష్టి ప్రయోజనాలకై ఆడినవారే. అనేక సందర్భాల్లో సెలెక్టర్ల బంతాటలో వైట్ బాల్ గేమ్స్‌లో స్థానం దక్కించుకోకున్నా, పట్టుదలతో ఆడుతూ తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పటికీ కనీసం మరో రెండేళ్ళ పాటు అంతర్జాతీయ స్థాయిలో ఆడగల సత్తా ఆయనకుంది. అయినా పక్కకు తప్పుకున్నారు. గతంలో ధోనీ ఆస్ట్రేలియాతోనే మెల్ బోర్న్ టెస్ట్‌లో హుందాగా టెస్ట్ క్రికెట్ నుంచి పక్కకు తప్పుకొని, యువకులకు దోవ ఇచ్చారు. కార ణాలేమైనా, అశ్విన్ ప్రస్తుతానికి పెదవి విప్పి పెద్దగా చెప్పకుండానే పదవీ విరమణ ప్రకటించారు. పేరు ప్రతిష్ఠలు, డబ్బు అన్నీ కెరీర్‌లో భాగమైన ఆటగాళ్ళు వాటన్నిటినీ వదులుకొని, రిటైరవుతున్నట్టు చెప్పడం నిజానికి ఎప్పుడూ కష్టమే. అశ్విన్ కూడా అందుకు మినహాయింపేమీ కాదు. కాకుంటే, పైకి గంభీరంగా కనిపిస్తూ భావోద్వేగాల్ని ప్రదర్శించకపోవడం విశేషం. అశ్విన్ వ్యక్తిగతం మాటెలా ఉన్నా, ఆయన నిష్క్రమణతో భారత క్రికెట్ ఇప్పుడో చిత్రమైన సంధి దశలో నిలిచింది. బహుశా, ఈ ప్రతిభావంతుడి తాజా నిర్ణయంతో ఒకప్పటి ఫామ్ కోల్పోయి, తడబడుతున్న రోహిత్ శర్మ, కోహ్లీలు సైతం ఆత్మపరిశీలనలో పడాల్సి రావచ్చు. ఎంతైనా ఆర్ట్ ఆఫ్ 'లీవింగ్' కూడా ఆర్ట్ ఆఫ్ 'లివింగ్'లో భాగమే కదా! వెరసి, అశ్విన్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం అన్వేషణతో పాటు ఆయన నిష్క్రమణకు దారి తీసిన పరిస్థితులపై చర్చ చాలాకాలం కొనసాగడం ఖాయం.

# ఇదేనా అంబేద్కర్ వారసత్వం!



అనుకున్నట్టే పార్లమెంటు శీతాకాల సమావేశాలు పరస్పర వాగ్యుద్ధాలతో మొదలై ఘర్షణలతో ముగిశాయి. పార్లమెంటు ముఖద్వారం వద్ద అధికార, విపక్ష సభ్యులు ఒకరినొకరు తోసుకోవటం, ఒకరిద్దరు గాయడటం, పోలీసు కేసుల వరకూ పోవటం వంటి పరిణామాలు అందరికీ దిగ్భ్రాంతి కలిగించాయి. తమ ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లు గాయపడ్డారని బీజేపీ అంటున్నది. కాదు... వారే తమను పార్లమెంటులోకి వెళ్లకుండా అడ్డగించారని, ఆ తోపులాటలో కిందపడ్డారని కాంగ్రెస్ చెబుతున్నది. వారు అడ్డగించటం వల్ల తమ నాయకుడు మల్లికార్జున్ ఖర్గే కూడా గాయపడ్డారని, ముగ్గురు బీజేపీ ఎంపీలు రాహుల్ గాంధీపై భౌతికదాడికి పాల్పడ్డారని వివరి స్తున్నది. రెండు వర్గాలూ అటు స్పీకర్‌కూ, ఇటు పోలీసులకూ ఫిర్యాదులు చేసుకున్నాయి. నాగా లాండ్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన బీజేపీ సభ్యురాలు కోన్యాక్ తనతో రాహుల్ గాంధీ అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ విషయంలో రాహుల్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయ్యే అవకాశం ఉన్నదంటున్నారు. అసెంబ్లీ సమావేశాలప్పుడు ఏదో వివాదం రేకెత్తి ఒకరిపైకొకరులంఘించటం, ఘర్షణపడటం, కుర్చీలు విసురు కోవటం,దుర్భాషలాడుకోవటం రాష్ట్రాల్లో సర్వసాధారణమైంది. కానీ ఇదేమిటి... దేశమంతటికీ ప్రాతినిధ్యం వహించే అత్యున్నత చట్టసభ ఇంత చట్టుబండలు కావటం ముందూ మునుపూ విన్నామా? సమావేశాల ప్రారంభంలోనే అదానీ వ్యవహారంపై విపక్షాలు పెద్ద రగడ సృష్టించాయి. ఆయనపై అమెరికాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, అరెస్టు చేస్తారని వచ్చిన వార్తలు నిజం కావని ప్రముఖ న్యాయవాదులు చెప్పాక అది సద్దుమణిగింది. వివాదాలు ఉండొచ్చు... విధానాల విషయంలో విభేదాలుండొచ్చు. కానీ చట్టసభ అనేది అధి కార, విపక్షాలు ప్రజలకు గరిష్టంగా మేలు చేయటానికి గల అవకాశాలను అన్వేషించే వేదిక. తమ నిర్ణయాల పర్యవసానం గుర్తెరగకుండా పాలకపక్షం ప్రవర్తిస్తున్నప్పుడు విపక్షాలు నిరసన గళం వినిపిస్తాయి. అందువల్ల పాలకపక్షం తనను తాను సరిదిద్దుకునే ఆస్కారం కూడా ఉంటుంది. అది లేనప్పుడు కాస్త ఆలస్యం కావొచ్చుగానీ... అధికార పక్షానికి ప్రజలే కళ్లు తెరిపిస్తారు. ఇందిరాగాంధీ ఏలుబడిలో ఎమర్జెన్సీ విధించినప్పుడేమైంది? ఆ తర్వాత వచ్చిన జనతాపార్టీ ప్రభుత్వం ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా రద్దుచేసినప్పుడు భంగపాటు తప్పలేదు. ఏకంగా 400 మంది సభ్యుల బలం ఉన్న రాజీవ్‌గాంధీ ఏకపక్షంగా వ్యవహరించినప్పుడు కూడా ఆయనకు చేదు అను భవాలే ఎదురయ్యాయి. 2020లో వచ్చిన సాగుచట్టాలు కూడా ఎన్డీయే సర్కారు ఉపసంహరించు కోక తప్పలేదు. ఏ విషయంలోనైనా తక్షణమే అమీతుమీ తేల్చుకోవాలనుకునే మనస్తత్వం వల్ల ఉన్న సమస్య కాస్తా మరింత జటిలమవుతున్నది. ఇటీవలి కాలంలో చట్టసభలు బలప్రదర్శన వేదికలవు తున్నాయి. సమస్య ఎదురైనప్పుడు దాని ఆధారంగా అవతలి పక్షం అంతరంగాన్ని బయటపెట్టి ప్రజలు గ్రహించేలా చేయటం అనే మార్గాన్ని వదిలి బాహాబాహీ తలపడటం అనేది దుష్ట సంప్రదాయం. అందువల్ల చట్టసభ అంటే సాధారణ పౌరుల్లో చులకన భావం ఏర్పడటం తప్ప సాధించే దేమీ ఉండదు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఎవరు అవమానించారు... ఎవరు నెత్తిన పెట్టుకున్నారన్న విషయమై ఏర్పడిన వివాదం కాస్తా ముదిరి పరస్పరం క్రిమినల్ కేసులు పెట్టుకోవటం వరకూ పోవటం విచారకరం. బీజేపీ ఎంపీలు అప్పటికే బైఠాయించిన ప్రధాన ద్వారంవైపునుంచే పార్లమెంటులోకి ప్రవేశించాలని కాంగ్రెస్ అనుకోవటం వల్ల బాహాబాహీకి దిగే పరిస్థితి ఏర్పడింది. వాస్తవానికి వేరే ద్వారంనుంచి వెళ్లమని భద్రతా సిబ్బంది చేసిన సూచనను రాహుల్ గాంధీ బేఖాతరు చేశారని, పైగా ఇతర సభ్యులను రెచ్చగొట్టారని బీజేపీ ఫిర్యాదు సారాంశం. దేశంలో ఏదో ఒకమూల నిత్యమూ సాగిపోతున్న విషాద ఉదంతాలు గమనిస్తే డాక్టర్ అంబే ద్కర్ నిజమైన వారసులెవరన్న అంశంలో భౌతికంగా తలపడిన రెండు పక్షాలూ సిగ్గుపడాల్సి వస్తుంది. ఒకపక్క పార్లమెంటులో ఈ తమాషా నడుస్తుండగానే తన పెళ్లికి ముచ్చటపడి గుర్రంపై ఊరేగుతున్న ఒక దళిత యువకుడిపై ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఆధిపత్య కులాలవారు దాడిచేసి కొట్టారన్న వార్త వెలువడింది. ఇది ఏదో యాదృచ్ఛికంగా కులోన్మాదులు చేసిన చర్య కాదు. దశాబ్దాలుగా ఇలాంటి ఘోరాలు సాగుతూనే ఉన్నాయి. తాము ఉపయోగించే బావిలో లేదా చెరువులో దప్పిక తీర్చుకున్నారన్న ఆగ్రహంతో దళితులపై దాడులు చేసే సంస్కృతి ఇంకా పోలేదు. చాలాచోట్ల రెండు గ్లాసుల విధానం ఇంకా సజీవంగా ఉంది. మన రాజ్యాంగం అమల్లోకొచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా చర్చిస్తుండగానే... డాక్టర్ అంబేద్కర్ వారసత్వం గురించి పార్టీలు పోటీపడుతుండగానే వాస్తవ స్థితిగతులు ఇలా ఉన్నాయి. సైద్ధాంతిక విభేదాలను ఆ స్థాయిలో మాట్లాడుకుంటే, ఆరోగ్యకరమైన చర్చల ద్వారా అన్ని విషయాలనూ ప్రజలకు తేటతెల్లం చేస్తే మెరుగైన ఫలితం వస్తుంది. నిజానిజాలేమిటో అందరూ గ్రహిస్తారు. డాక్టర్ అంబేద్కర్ తన జీవితకాలమంతా రాజీలేని పోరాటం చేశారు. మెజారిటీ ప్రజానీకం ప్రయోజనాలను దెబ్బతీసే భావాలనూ, చర్యలనూ అడుగడుగునా తీవ్రంగా వ్యతిరేకించారు. ఉద్యమాలు నిర్వహించారు. అంతేతప్ప అవతలిపక్షంపై హింసకు దిగలేదు. ఆయన వారసత్వం తమదేనంటున్నవారు వాస్తవానికి తమ చర్యల ద్వారా ఆ మహనీయుడి స్మృతికీ, ముఖ్యంగా ఆయన నాయకత్వంలో రూపొందిన రాజ్యాంగానికీ అపచారం చేస్తున్నామని గుర్తిస్తే మంచిది.

# మను'వాదం' బద్ధలైన వేళ!



కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్ఛరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. 75 ఏండ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని విపక్షాలు డిమాండు చేశాయి. పార్లమెంటు బయట పెద్దఎత్తున నిరసన తెలిపాయి. బుధ, గురువారాల్లో కూడా పార్లమెంటులోనూ, దేశవ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. 'అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టు కున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బీజేపీ అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హెూంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటు. తగుదునమ్మా అని ప్రధాని మోడీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట. అమిత్‌షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని, అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి స్థానం లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదుబీ కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్‌పూర్ ఆర్ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్లు జాతీయజెండాను గుర్తించలేదు. అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్‌సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బీజేపీ ఎంపీలు బాహాటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటితో వెక్కిరించిన తీరుగానే బీజేపీ అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటంబీ రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి. మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బీజేపీగణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగులు మార్చే నటనా విన్యాసాలు చేయడంబీ అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటు. వర్ణవ్యవస్థ విషవలయం నుంచి దేశం బయటపడాలన్న ఆధునాతన ఆచరణ అంబేద్కర్‌దైతే, దేశాన్ని మళ్లీ వెయ్యి పడగల విషపు నాగు నీడలోకి లాక్కుపోవడమే బీజేపీ సనాతన పన్నాగం. ఈ రెండింటి మధ్య ఆకాశానికి, అథ:పాతాళానికి ఉన్నంత అంతరం ఉన్నది. ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనం లోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హెూంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలి.